వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 4, ఏప్రిల్ 2025 16 పేజీలు

## కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి



2లో.. మంత్రి సీతక్క

# పోరుకు సిద్ధమవుతున్న.. బీసీలు






- 42% రిజర్వేషన్ల అమలుకు అనుమతి ఇవ్వాలి
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సమాయత్తం
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు నిర్ణయం
- కాంగ్రెస్ హామీతో కదులుతున్న బీసీలు
- నోరు మెదపని రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : సుదీర్ఘకాలం పోరు సాగించారు. రాష్ట్రంలో పరిపాలన సాగించిన ప్రతి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. అన్ని పార్టీలలోని బీసీలంతా ఏకమై ఐక్యంగా ఉద్యమించారు. ఎన్నికల్లో రాజకీయ పక్షాలు బీసీలను ఉపయోగించుకుంటున్నారు తప్ప విద్య, ఉద్యోగాలలో రావలసిన వాటా రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆందోళనలు చేపట్టి ఐక్యత రాగాన్ని వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఏ మేరకు ఒత్తిడి తేవాలో ఆ మేరకు తెచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ కులగనన చేస్తామని బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపట్టింది. రెండు దఫాలుగా కులగనన చేసి రాష్ట్రంలో బీసీల శాతాన్ని బహిర్గతం చేసింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం కూడా తెలిపింది. దీంతో ఇచ్చిన మాట తెలుపుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయగా బీసీలంతా హర్షం వ్యక్తం చేశారు. సంబరాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే బీసీలు కేంద్ర ప్రభుత్వంపై మరో పోరుకు సిద్ధమవుతున్నారు.

2లో..

## సీఎంకి కేయూ విద్యార్థినేతల హెచ్చరిక



2లో..

- విద్యార్థి సంఘాలకు బయపడి అక్రమంగా అర్ధరాత్రి పోలీస్ లతో అరెస్ట్ చేయించిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము
- కె.యూ విద్యార్థి నేతల హెచ్చరిక

## పేదలకు అందని గ్యాస్ సబ్సిడీ

- జమకాని గ్యాస్ సబ్సిడీ పైసలు
- రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ కరువు
- బ్యాంక్ విలీనంతో ప్రజల్లో అయోమయం
- బ్యాంక్, కార్యాలయాల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు



ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికిన కాంగ్రెస్ సర్కారు, తీరా గెలిచిన తర్వాత తుస్సుమనిపిస్తున్నది. అనేక కొర్రీలు, సవాలక్ష ఆంక్షలు పెట్టి కనీసం 50 శాతం మందికి కూడా రాయితీ ఇవ్వడం లేదని తెలుస్తున్నది. అయితే అర్జీలో గానీ, సర్టిఫికెట్లలో గానీ చిన్న అక్షర దోషం ఉన్నా రిజెక్ట్ చేస్తున్నదని, కార్యాలయాల చుట్టూ తిరగలేక అలసిపోతున్నామని పేదలు వాపోతున్నా.. యంత్రాంగం నుంచి సరైన స్పందన కరువవుతున్నది. కొంతమందికే సబ్సిడీ ఇస్తున్నారని అనేక అనుమానాలకు తావిస్తున్నది.

### సబ్సిడీ సిలిండర్ కు సవాలక్ష ఆంక్షలు

కొండంత రాగం తీసి, కూసింత పాట పాడినట్టుగా ఉన్నది కాంగ్రెస్ సర్కారు తీరు.! ఎన్నికలకు ముందు మహాలక్ష్మి పథకంలో మహిళలకు 500కే సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ ఇస్తున్నామని గొప్పలు చెప్పింది. సబ్సిడీ సిలిండర్ ఇచ్చేందుకు ప్రభుత్వం సవాలక్ష ఆంక్షలను పెట్టింది.

వివరాలు 2లో

# పోరుకు సిద్ధమవుతున్న బీసీలు

బీసీలకు విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ అమలు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య కుదుర్చుకునేందుకు ఈనెల 2న ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు బిసి అగ్ర నేతలు బీసీ పోరు గర్జన ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రిజర్వేషన్లు పెంచకుంటే కేంద్ర ప్రభుత్వము గద్దె దిగాల్సి ఉంటేనని ముఖ్యమంత్రి అన్నారు. రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోతే మరో యుద్ధానికి బీసీలంతా సిద్ధం కావాలని అండగా నేనుంటానని ముఖ్యమంత్రి బీసీలకు హామీ ఇచ్చారు. దీంతో పోరుకు సిద్ధమవుతున్నారు. సుదీర్ఘ పోరాటం తర్వాత శాసనసభ ఆమోదించిన తర్వాత కేంద్ర ప్రభుత్వము రిజర్వేషన్లు పెంచుకుంటే ఊరుకునే సమస్య లేదని బీసీలు ముక్తకంఠంతో అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిజర్వేషన్లు పెంచకుంటే, సహకరించకపోతే గద్దె దిగాల్సి ఉంటేనని గ్రామాల్లో గద్దెలు కూల్చాల్సి ఉంటేనని నినాదంతో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలు మరో పోరాటానికి సమాయత్తమవుతున్నారు. అంతేకాకుండా 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను బిజెపి ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చిందని బీసీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కులగనన చేపట్టారు. రిజర్వేషన్లు అమలుకు శాసనసభ ఆమోదించింది. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయడం లేదని బీసీ నేతలు అంటున్నారు. ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలుకు అనుమతిస్తే చాలని అభిప్రాయపడుతున్నారు. రిజర్వేషన్లు అమలుకు బీసీలు చేస్తున్న పోరుకు భారత రాష్ట్రపతి నాయకులు ఢిల్లీకి రాకపోవడం మద్దతు తెలపకపోవడం వల్ల విమర్శలు గుప్పిస్తున్నారు. శాసనసభలో తాము కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము కూడా కలిసి వస్తామని హామీ ఇచ్చి వెనకడుగు వేశారని ఆరోపిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బాధ్యత ప్రధానమంత్రి మోడీ తీసుకోకపోతే వివిధ పార్టీలలోని బీసీలంతా దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని బిజెపి నాయకులు కూడా వెనకడుగు వేయటం రిజర్వేషన్ల అమలుకు సహకరించకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలుకు అనుమతి ఇప్పించకపోతే 42% రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరు సాగిస్తామని బీసీ నేతలు అంటున్నారు. పలు పార్టీల నేతలు బీసీల ఆందోళనకు మద్దతు ప్రకటించినప్పటికీ బిజెపి నేతలు మాత్రం ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు నిలబడాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి. కేంద్ర ప్రభుత్వ ము ఈ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే బీసీలు ఆందోళన ప్రారంభించడం ఖాయం. త్వరలో వరుస ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, సహకార సంఘాల ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ లోపే బీసీల రిజర్వేషన్లు అమలు జరిగితే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కుతుందని రాజకీయ పదవులను చేపట్టవచ్చుని బీసీలు ఆరాటపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలుకు అనుమతి తీసుకోనున్నారు. జిల్లాలోని వివిధ పార్టీల్లోని బీసీ నేతలంతా ఐక్య కార్యాచరణ రూపొందించి ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం తప్పితే తర్వాత సాధించలేమని ఉద్దేశంతో బీసీ నేతలు ఉన్నారు. శాసనసభలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించకపోతే తప్పదని బీసీ నాయకులు అంటున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ నాయకులు, బీసీ నేతలకు మద్దతు ప్రకటిస్తున్నారు. వెనకాల మేమున్నాం పదండి ముందుకంటూ బీసీలను ప్రోత్సహిస్తున్నారు. జూన్ మాసంలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండటంతో ఈ లోపు రిజర్వేషన్ల ను అమలు జరిగేలా చూసుకొని ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని చాటుకునేందుకు వివిధ పార్టీల్లోని బీసీ నేతలు ఆరాటపడుతున్నారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు నోరు మెదపడం లేదని బీసీ నేతలు అంటున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వము రిజర్వేషన్ల అమలులో భాగంగా అనుమతి విషయమై ఏమి చేయనుందో వేచి చూడాలి.

# కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి

మంగపేట ఏప్రిల్03, ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిది సీతక్క తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగపేట లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం హాజరైన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి సీతక్క అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి లతో పాటుగా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,బ్లాక్,మండల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని గ్యాస్ సబ్సిడీ

తెల్లరేషన్ కార్డుదారులకే ఇస్తామని చెప్పింది. అలాగే మహిళపై గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలన్న నిబంధన లేకున్నా, అనధికారికంగా అనుసరిస్తున్నట్లు తెలుస్తున్నది. రేషన్‌కార్డులో ఉన్న పేరు, గ్యాస్ సిలిండర్ కనెక్షన్ పేరు సరిపోవాలి. అక్షర దోషం ఉన్నా, సబ్సిడీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. దాంతోపాటు గ్యాస్ కనెక్షన్ నంబర్, ఎల్పీజీ కస్టమర్ ఐడీ, ఆధార్‌కార్డు నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్లు అన్ని సరిపోవాలని చెబుతున్నారు.

### జమకాని గ్యాస్ సబ్సిడీ పైసలు

గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వెంకటాపూర్ మండల వ్యాప్తంగా లబ్ధిదారులు పేర్కొంటున్నారు. సబ్సిడీ సరిగా పడడం లేదని, ఎప్పుడు వేస్తున్నారో అర్థం కావడం లేదంటున్నారు. ఇంకా చాలా మంది అసలు తమకు సబ్సిడీ రూపేణా రావడం లేదని, కొందరికి మాత్రం ఒక్కసారి మాత్రమే సబ్సిడీ డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ అయినట్టు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తామేదో అన్ని కుటుంబాలను ఉద్ధరిస్తున్నట్టు, 500కే సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టుగా ప్రకటించుకోవడంపై లబ్ధిదారుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

### బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అర్హులైన వారందరికీ రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని ప్రకటించింది. అయితే, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు వంటగ్యాస్ సబ్సిడీ రావడం లేదని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దింతో లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన హామీపై నమ్మకం కోల్పోయే పరిస్థితి నెలకొంది. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి రాయితీపై సిలిండర్ అందజేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ప్రభుత్వం ఆదేశాలు సైతం జారీ చేసింది. దాంతో అర్హులైనవారు ఏజెన్సీల నుంచి సిలిండర్లు పొందుతున్నారు. ఇందులో చాలామంది బ్యాంకు ఖాతాల్లో మహాలక్ష్మి పథకం రాయితీ జమ కావడం కావడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు, గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని వృద్ధులు, మహిళలు వాపోయారు. అయిన డబ్బులు జమకాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కేంద్రం నుంచి వస్తున్న సబ్సిడీ రూ.40 పైసలు యథావిధిగా వస్తుందని వారు పేర్కొన్నారు.

### బ్యాంక్ విలీనంతో అయోమయం

గతంలో ఉన్న ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ ప్రస్తుతం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గా మార్పులు చేర్పులు జరిగాయి. వెంకటాపూర్ లోని ఏపిజివిబి బ్యాంకు పేరు, ఐ ఎఫ్ ఎస్ కోడ్ మారినందున వినియోగదారులకు సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడటం లేదని అనుమానాలకు దారి తీస్తోంది. ఇదే నిజమైతే మార్పులు చేర్పులు ఎక్కడికి వెళ్లి చేయించాలో ప్రజల్లో స్పష్టత లేదు. మండలంలోని ఎల్పీజీ వినియోగదారులు చాలా వరకు తమ గ్యాస్ కలెక్షన్ కు ఏపీజీవిబి వెంకటాపూర్ బ్యాంకు ఖాతాను అనుసంధానం చేశారు. ఇప్పుడు బ్యాంకు మార్పుతో వినియోగదారులలో కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. భారత ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మాత్రమే బ్యాంక్ ఖాతాలో పడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ మాత్రం పడటం లేదని ఆరోపిస్తున్నారు.

## సీఎంకి కేయూ విద్యార్థినేతల

# హెచ్చరిక

హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 3. ప్రభాత వార్త:



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి ఖజానా నింపుకొని వెనకేసుకోవడంకోసమే భూములను లక్కోవడం జరుగుతుందనీ కెయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నీ నమ్మి రాష్ట్రాన్ని అప్పజెప్పితే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకోవడమే కాకుండా కొత్తగా రాష్ట్రములో ఉన్న యూనివర్సిటీ భూముల మీద కన్ను వేసి భూములను కబ్జాలు చేయడం కోసమే కొత్త నాటకం ఆడుతున్నాడని అన్నారు అందుకే మొదటగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లక్కోవడం జరుగుతుందనీ భూములను లక్కోవడం ఆపాలని శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థుల మీద సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా కేసులు పెట్టి లాఠీ చార్జీ చేయించడం చాలా బాధాకరం అని అన్నారు విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తాము అని హామీ ఇచ్చి తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థిలోకానికి అన్యాయం చేయడం సిగ్గు చేటు అన్నారు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లక్కోవడం అపి రాష్ట్రములో ఉన్న విద్యార్థులకు విద్యార్థి సంఘాల నాయకులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో బుల్డోర్డర్ లు పెట్టి చెట్లని నరికివేయడంతో నే అక్కడ నివాసిస్తున్న మూగా జీవాలు జంతువులు పక్షులు చనిపోవడం జరిగిందనీ అన్నారు రేవంత్ రాష్ట్రములో విద్యార్థులతోలికి వస్తే గత కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు రాత్రి అరెస్ట్ అయినా వారిలో కెయూ విద్యార్థి నాయకులు మంద నరేష్ హకీమ్ నవీద్ ఒడెపెల్లి మధు, మున్న గణేష్ , రోహిత్ , రాచకొండ రంజిత్, కోమలపల్లి శివ , చెట్టుపల్లి శివ కుమార్ , అడ్డూరి గణేష్, ఆరెపల్లి తిలక్, ఉడ్తా గణేష్, రేణికుంట్ల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# వాహన మరమ్మత్తు ల్లో జాప్యం పై మేయర్ ఆగ్రహం

బాల సముద్రం లోని వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ చేసిన మేయర్



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ పరిధిలోని చెత్త తరలింపు వాహన మరమ్మత్తు లో జాప్యం పై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. హన్మకొండ లోని బాల సముద్రం లో గల వెహికల్ షెడ్ ను మేయర్ గురువారం ఆకస్మికం గా తనిఖీ చేసి వాహన మరమ్మత్తు లకు చెందిన రిజిస్టర్ ను పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మేయర్ చెత్త తరలింపు కు సంబంధించి ఎన్ని స్వచ్ఛ ఆటో లు పెద్ద వాహనాలు మరమ్మత్తు లకు గురయ్యాయి? ఎన్ని రిపేరింగ్ లు చేయించారు వంటి విషయాలను ఇంజనీరింగ్ అధికారులను అడుగగా 19 స్వచ్ఛ ఆటో లు 8 పెద్ద వాహనాలు మరమ్మత్తులకు పంపించినట్లు తెలిపారు. 2 నెల ల కాలం పాటు వాహనాల కు మరమత్తులు చేయకుండా జాప్యం చేయడం వల్ల శానిటేషన్ కుంటుపడుతుందని సుదీర్ఘ కాలం వాహనాలకు మరమత్తులు చెయ్యకుండ పెండింగ్ లో ఉంచడం సరికాదని అన్నారు.ఈ సందర్భం గా షెడ్ లో వాహనాలకు మరమత్తులు నిర్వహించే సిబ్బంది మేయర్ కు సమస్యలను వివరిస్తూ వాహనాలకు పంక్చర్లు చేసే క్రమం లో టైర్లు విప్పినపుడు చేతులకు రక్షణ కవచాలు లేనందున గాయాలు అవుతున్నాయని మేయర్ దృష్టికి తీసుకురాగా సిబ్బంది కి వెంటనే గ్లోజు లు అందజేసి ప్రమాదాలు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ చంద్ర ఈ ఈ మహేందర్ డి ఈ శివానంద్ ఏ ఈ లు ఫణికుమార్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను ప్రియుడితో హత్య చేయించిన భార్య

### -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్3,ప్రభాతవార్త:*

భర్తను ప్రియుడితో కలసి హత్య చేయించిన సంఘటన గత రెండు రోజుల కిందట మహబూబాబాద్‌లో జరుగగా జిల్లా పోలీసులు అట్టి కేసును చేదించారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ మృతుడు పార్ధసారథి భార్య స్వప్నకు ప్రభుత్వ ఉపాద్యాయుడు వెంకట విద్యాసాగర్‌తో పరిచయం ఏర్పడి అక్రమ సంబందంగా మారడంతో గతంలో పెద్దమనషుల మద్య పంచాయతీ నిర్వహించారు. అయినా వారిద్దరు సంబందాన్ని కొనసాగిస్తూనే ఉండడంతో భార్యభర్తలకు పలుమార్లు గొడవలు జరిగాయి. ఈ మద్యలో స్వప్న భర్త పార్ధసారథి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అస్తమానం భార్యపై అనుమానంతో వీడియోకాల్స్ చేస్తూ ఇబ్బంది పెడుతుండగా అతన్ని అడ్డుతప్పించాలనే ఉద్దేశ్యంతో స్వప్న, సాగర్‌లు వినయ్‌కుమార్, శివశంకర్, వంశీల సహాయంతో పార్ధసారథిని హత్య చేయుటకు రూ.5లక్షల సుఫారి ఇచ్చుటకు ఒప్పుకున్నారు. దానిలో భాగంగా సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28న కొత్తగూడెం వచ్చి అక్కడి నుండి మార్చి 31న తిరిగి డ్యూటికి వెళ్తుండగా విషయాన్ని అతని భార్య స్వప్న ప్రియుడు సాగర్‌కు తెలియజేయడంతో సాగర్ ఒక ఇనోవా క్రిస్ట వాహనాన్ని, కొంత సొమ్మును ఇచ్చి హత్య చేయుటకు పంపించారు. వారు మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేసినట్లు విచారణలో తెలింది. నిందితులు తాటి స్వప్న, సాగర్‌లను అరెస్ట్ చేశామని మిగిలిన నిందితుల కోసం పోలీస్ బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో వేగంగా స్పందించి నిందితులను అదుపులోకి తీసుకోవడంలో చోరవ చూపిన డిఎస్పి ఎన్.తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య, బయ్యారం సిఐ రవికుమార్, గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్.బి సిఐ చంద్రమౌళి, సిసిఎస్ సిఐ హాతిరాం, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక, గూడూరు ఎస్సై గిరిధర్‌రెడ్డి, కేసముద్రం, బయ్యారం, కురవి ఎస్సైలను, ఐటికోర్ స్టాఫ్, ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.




## భూముల జోలికి వస్తే రేవంత్‌రెడ్డిని తరిమికొడతాం

### -కేయూ విద్యార్థి నేతల హెచ్చరిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి ఖజానా నింపుకొని వెనుకేసుకోవడంకోసమే భూములను లక్కోవడం జరుగుతుందనీ కెయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డినీ నమ్మి రాష్ట్రన్ని అప్పజేప్పుతే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రన్ని దోచుకోవడమే కాకుండా కొత్తగా రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీ భూముల మీద కన్ను వేసి భూములను కబ్జాలు చేయడం కోసమే కొత్త నాటకం ఆడుతు న్నాడని అన్నారు. అందుకే మొదటగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లక్కోవడం జరుగుతుందనీ, భూములను లక్కోవడం ఆపాలని శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థుల మీద సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా కేసులు పెట్టి లాఠీ చార్జ్ చేయించడం చాలాబాధాకరం అని అన్నారు. విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తాము అని హామీఇచ్చి తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థిలోకానికి అన్యాయం చేయడం సిగ్గు చేటు అన్నారు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లక్కోవడం అపి రాష్ట్రములో ఉన్న విద్యార్థులకు విద్యార్థి సంఘాల నాయకులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో బుల్డోర్దార్‌లు పెట్టి చెట్లని నరికివీయడంతో నే అక్కడ నివాషిస్తున్న ముగా జీవాలు జంతువులు పక్షులు చనిపోవడం జరిగిందని అన్నారు. రేవంత్ రాష్ట్రములో విద్యార్థులజోలికి వస్తే గతకెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాత్రి అరెస్ట్ అయినా వారిలో కెయూ విద్యార్థి నాయకులు మంద నరేష్ హకిమ్ నవీద్ ఒడెపెల్లి మధు, మున్న గణేష్ , రోహిత్ , రాచకొండ రంజిత్, కొమలపల్లి శివ , చెట్టుపల్లి శివ కుమార్ , అడ్డూరి గణేష్, ఆరెపల్లి తిలక్, ఊడ్తా గణేష్, రేణికుంట్ల ఆదిత్య పాల్గొన్నారు.



## నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*పర్వతగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

ప్రతి నిరుపేదకు మూడు పూటల సరైన ఆహారం అందించి వారి అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. గురువారం పర్వతగిరి పరిధిలో దౌలత్‌నగర్, చింతనెక్కొండ,, ఏనుగల్లు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో శంకర్‌నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు కడుపు నిండా మూడు పూజలు సన్నబియ్యంతో భోజనం పెట్టడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్నయాదవ్, ఒరుగంటి శ్రీనివాస్, తొర్రి కుమార్‌యాదవ్, ముఖ్య నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ హోదల మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## త్రస్మా ఆధ్వర్యంలో నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

*పర్వతగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన శ్రీసాయి విద్యాలయం విద్యార్థి భూక్య తిరుపతి ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాలలో జవహార్ నవోదయ స్కూల్ వరంగల్ నందు సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా త్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జునరెడ్డిని అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి విద్యాలయం కరస్పాండెంట్ వర్ధన్నపేట ముఖ్య సలహాదారులు గడ్డం వెంకటేశ్వర్లు, త్రస్మా జిల్లా సహాయ కార్యదర్శి కోడూరు అశోక్‌కుమార్, వర్ధన్నపేట జోన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి హరికుమార్‌లు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్న లారీ

*పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)*

లారీ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్న ఘటన పరకాల పట్టణంలో



బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. టీఎస్ 03 యూసి 4201 నెంబర్ గల లారీ భూపాలపల్లి నుంచి కమలాపురం మండలం ఉప్పల్ రైల్వే స్టేషన్ కు బొగ్గును తరలిస్తున్న క్రమంలో పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు పోచమ్మ దేవాలయం వద్ద మేకల మంద అడ్డు రావడంతో అర్ధరాత్రి అద్భుతప్పి లారీ డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో లారీ ముందు నాలుగు టైర్లు ధ్వంసం అయినట్లు డ్రైవర్ రామచంద్ర యాదవ్ తెలిపారు.ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కొత్త కళాశాలలు ఏర్పాటు చేసుకోవడానికి తేదీ15 ఏప్రిల్ వరకు గడువు :

### డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ హై

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 3 :*

సంచాలకులు, పాఠశాల విద్య తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశానుసారముగా, గుర్తింపు పొందిన ప్రైవేట్ డి.ఎల్.ఎన్ కళాశాల అఫిలేషన్ ఆఫ్ రెన్యువల్ కొరకు (202526 నుండి 202829 ) నాలుగు సంవత్సరాల పాటు నిర్వహించుకోవడానికి ఒక లక్ష రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ లేదా బ్యాంక్ చెక్కు ద్వారా " ద ఛైర్ పర్సన్ ఆఫ్ ద అఫిలేషన్ కమిటీ" పేరిట ఏదేని నేషనలైసెడ్ బ్యాంక్ ద్వారా పంపవలసి ఉంటుందని ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్అబ్దుల్ హై తెలిపారు. ప్రపోజల్ మెంబర్ కన్వీనర్, ( సంచాలకులు, ఎస్.పి.ఇ.ఆర్.టి. తెలంగాణ, హైదరాబాద్ వారికి పంపాల్సిన తేదీని ఈ నెల 15.04.2025 వరకు పొడిగించినట్లు తెలిపారు. పైక పేర్చారు అఖిఅయషని ప్రపోజల్లో పాత ఎన్.సి.టి.ఇ.ఆర్డర్, డిస్ కంటిన్యూడ్ అయిన ప్రైవేట్ డిఎడ్ కళాశాలలు, కారణాలు తెలియజేస్తూ 100/ (వంద రూపాయల) బాండ్ పేపర్ సమర్పించాలి. ఎస్.సి.టి.ఇ 2014 నిబంధనల ప్రకారం ఈ సంబంధిత ప్రత్రులను సమర్పించవలని ఉంటుందని డా౹ అబుల్ హై తెలిపారు.

## నేటి మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ సినియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి

*నడికూడ, ఏప్రిల్ 3,ప్రభాతవార్త :*

నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళా ను 60 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధుల పర్యవేక్షణలో పరకాల లలిత కన్వెన్షన్ హాల్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతుందని, 18 నుండి 32 సంవత్సరాలు గల యువతీ యువకులకు 5 వేల మందికి అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాటుపడుతున్నారని ఈ గొప్ప అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకువాలన్నారు.




# భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

**కాటారం మండలంలో కాంగ్రెస్ పాదయాత్ర లు ప్రారంభం**

*కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు.కాటారం మండలం చింతకాని గ్రామం లో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని



నిర్వహించారు.శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు..మహాత్మాగాంధీ , అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరిరమేష్, నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన భీముని లక్ష్మి (60) అనే గిరిజన వృద్ధురాలు ఇప్పపువ్వు సేకరణకు వెళ్లి వడదెబ్బతో గురువారం మృతి చెందింది.ఇప్పపువ్వు సేకరణకు వెళ్లిన వృద్ధురాలు మధ్యాహ్నం వరకు ఇంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా ఇప్పచెట్టు వద్ద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన వృద్ధురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని జీసిసి డైరెక్టర్ రామినేని వెంకట్రాజం అధికారులను కోరారు.

## 7నుండి ఉచిత కంటి శిబిరం

*కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 7 నుండి 8వరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం మరియు ఉచిత కంటి అద్దాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియుశ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు లు హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని పోలంపల్లి, కనుకునూరు 11కేవి ఫీడర్లలో విద్యుత్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉందని విద్యుత్ ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. కావున పోలంపల్లి, కోణంపేట, మహాబూబ్ పల్లి, రెడ్డిపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వేసవి కాలంలో పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి**

**మహాముత్తారం పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ**

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

వేసవికాలంలో పశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ కుమార స్వామి అన్నారు. గురువారం మహాముత్తారం పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టిలను పరిశీలించారు. వేసవికాలంలో పశువులకు సోకే వ్యాధుల గురించి, వడదెబ్బ, యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు సూచించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహాముత్తారం పశువైద్యాధికారి డాక్టర్ భరత్ బాబు, సిబ్బంది అశోక్ రెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిఒక్కరు పాటుపడాలి

**ఐత ప్రకాష్ రెడ్డి, పిప్పాల రాజేందర్**

**గ్రామాల్లో కాంగ్రెస్ పాదయాత్రలు**

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మహాముత్తారం మండలం సింగారం, స్తంభంపల్లి(పీకే), రేగుల గూడెం గ్రామాలలో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, మహాముత్తారం మండల ఇన్చార్జి పిప్పల రాజేందర్ పాల్గొని గ్రామంలో పాద యాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు ప్రకాష్ రెడ్డి, రాజేందర్ వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య. మండల ఉపాధ్యక్షులు గద్దం రాజబాపు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్, మహిళా అధ్యాక్షురాలు సుజాత, బీసీ సెల్ అధ్యక్షులు రంగు రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లింగమళ్ళ దుర్గయ్య, జీసీసీ డైరెక్టర్ రానేని వెంకట్రాజం, నాయకులు మొక్క నర్సయ్య, రాజేందర్, రాజు, ఏరినేని నర్సయ్య, సుగుణకర్ రావు, నవరం నాయక్, రాజు నాయక్, రాకేష్, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు**

*మహాముత్తారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. గురువారం మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో బాలాజీ దేవాలయం లో శ్రీనివాస కళ్యాణం, బోగు బండారులో పాల్గొని శ్రీనుబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు తీసుకొని భక్తులతో కలిసి భోజనం చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యునికి సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరణ**

*మమహాదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



సామాన్యులకు కూడా సన్న బియ్యం అందించి గుండెలో పెట్టుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో అద్భుతమైన పథకాన్ని ఆవిష్కరించి పేదవారి మనసుకి మరింత చేరువైంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ పేదవాడికి సన్న బియ్యం అందించే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోని ప్రజల ముఖాలలో చెరగని చిరునవ్వులని అందించిందన్నారు. సంపన్నులవే అనుకున్న సన్న బియ్యం సామాన్యులకి కూడా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా రాష్ట్ర ప్రభుత్వం కే దక్కిందని, రాష్ట్ర ప్రభుత్వం పై అదనంగా వేల కోట్ల రూపాయల భారం పడుతున్న ప్రజా సంక్షేమం కోసం భరిస్తుందన్నారు. అది కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కు నిదర్శనమని అంతేకాకుండా దీనితో మిల్లర్ల అక్రమాలకు తెరదించి అక్రమాలకు అడ్డుకట్ట వేసింది. పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించనుంది. ఇదేకాక రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమైక్య లకు చేయూత నందిస్తూ రైస్ మిల్లులను పెట్టించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. దీనితో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ ఓ వైపు ఇంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఇంతగా ఆలోచన చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించేదుకు సిద్ధంగా ఉందని పలు సందర్భాలలో మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రస్తావించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు.

## ఎల్కేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ధ్రువీకరణ

*మహాదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువీకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పిఒ ఎం. వీరభద్రయ్య, ఎంపీడీవో కె. వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఏ. ప్రసాద్ మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి... కలెక్టర్ పి. ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి:

రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో రేషన్ షాపును కలెక్టర్ గురువారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి ,భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన ఎంపి డా.కడియం కావ్య.ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

ప్రభాతవార్త సుబేదారి:

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ డా.కడియం కావ్య వినతిపత్రం సమర్పించారు. ఎన్ హెచ్163 జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని నిడిగొండ, రఘునాథ్ పల్లి, చాగల్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగపడేలా ఆయా గ్రామల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జనగామ శివార్ నుండి కరుణపురం వరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆ డ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని, కావున డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు.వరంగల్ జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ హెచ్163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే శివార్ వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులు చేపట్టేందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. గనులు మరియు అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 202425 వార్షిక ప్రణాళికలో చేర్చాలని మరియు దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలియజేశారు.



# మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 3 (ప్రభాత వార్త)

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం దామెర మండలం ల్యాదల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ ఉమెన్ సెంటర్ పనులను జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులతో కలిసిరేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రొడక్ట్స్ ని తయారు చేయగలుగుతామని అన్నారు. ల్యాదల్లలో సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు,దామెర, నడికూడ, పరకాల రూరల్ ,టౌన్ మహిళలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రతి ఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశాలు పొందుతారని, త్వరలో దామెర మండల కేంద్రంలో డైరీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని,అలాగే నిరుద్యోగ యువతకి ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ గారిని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రభాతవార్త సుబేదారి:

సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీ గారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీ



గారిని ఎంపీ డా. కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రగతి పై చర్చించారు.




# ప్రజా పాలన కాదు నిర్బంధాల పాలన,

**నిరంకుశ పాలవిద్యార్థుల అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం**

**హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లొద్దు..**

**పర్యావరణాన్ని, యూనివర్సిటీ అస్తిత్వాన్ని దెబ్బతీయొద్దు**

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్**

ఏప్రిల్ 3, ప్రభాత వార్త బాలసముద్రం :

గురువారం ఉదయం మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ అక్రమంగా అరెస్ట్ అయిన కేయూ విద్యార్థుల నాయకులను సుబేదారి పోలీస్ స్టేషన్ వెళ్లి కలిసి వారి పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలియజేశారు.అనంతరం విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడారునాడు తెలంగాణ కోసం, అనంతరం తెలంగాణ అభివృద్ధిలో, నేడు హక్కుల కోసం పోరాటంలో



విద్యార్థుల పాత్ర ప్రముఖమైందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలు ఇచ్చిందని, నేడు హక్కుల కోసం ప్రశ్నిస్తుంటే అరెస్టులు చేస్తూ అవమానపరుస్తోందని అన్నారు.ప్రజా పాలన అందిస్తామన్న కాంగ్రెస్ నేడు నిర్బంధాల పాలన , నిరంకుశ పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన భూముల వేలం ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న హెచ్‌సీయూ, ఇతర యూనివర్సిటీ విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామ్యం... వారి అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నాం. విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ, మేము పోరాడుతాం అని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేవరకు ఉద్యమిస్తాం. కాంగ్రెస్ ను ప్రశ్నిస్తాం, కాగా అరెస్ట్ అయిన వారిలో కాకతీయ యూనివ ర్సి టీ విద్యార్థి సంఘాల నాయకులు బైరపాక ప్రశాంత్, గొల్లపల్లి వీర స్వామి, పస్తం అనిల్, రాసురి రాజేష్ (బీఆర్ఎస్వీ ), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు) భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), హకీం నవీన్ (ఏ.ఐ.ఎస్.బి), కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ) మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ), మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు), మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఎఫ్), ఎల్లారి సాయికుమార్ (ఎస్.ఎస్. యు) , కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ (బీఎస్ఎఫ్), రాచకొండ రంజిత్, వంశీ (పి.డి.ఎస్.యు), వినయ్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) లు ఉన్నారు.

# బట్టు కరుణాకర్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు.

శాయంపేట, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త)

శాయంపేట మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మారపెల్లి రఘువర్మ, కొమ్ముల వెంకటేష్, రాజులు ఉన్నారు.



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రి లోని టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్.సి.డి సెంటర్, డైస్ బిల్డింగ్ ను పరిశీలించి తదుపరి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి పరిశీలించి టీ హబ్ లో ఒక గదిని ఎన్.సి.డి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను గుర్తించారు. టీ హబ్ లో రోగుల పట్టికను పరిశీలించి టీ హబ్ లో జరుగుతున్న పరీక్షల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డ్రగ్ స్టోర్ లో నిల్వ ఉన్న మందుల గురించి వివరాలు



అడిగి రిజిస్టర్ ను పరిశీలించారు. జిల్లాలో ఆసుపత్రులకు వైద్య సేవలకు వచ్చే ప్రజలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న డైస్ బిల్డింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో జరుగుతున్న సేవలు, సౌకర్యాలు, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. ఆసూపత్రిలో కావలసిన అవసరాలపై నివేదికలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరిన్ టెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం సరిహద్దులో జోరుగా ఇసుక దందా


**-నిఘా నీడనే మాకు కొండత అండ**

**-అనుమతుల్లేకుండా ఇసుక రవాణా**

**-పట్టించుకొని అధికార యంత్రాంగం?**

బయ్యారం,ఏప్రిల్3,ప్రభాతవార్త:

మండలంలో ఇసుక అక్రమార్కులు నిఘా నీడలోనే అందరు చూస్తుండగానే వాగులు, వంకలలోని ఇసుకను రాత్రికి రాత్రి తొడేస్తున్నారు. ఇసుక అక్రమార్కులకు అధికారులు అండగా కొమ్ముకాయడంతో రాత్రి అయితే చాలు ఇసుక ఎక్కడుంటే అక్రమార్కులు అక్కడ ప్రత్యక్షమవుతూ తొడేళ్లలా ఇసుకను తరలిస్తున్నారు. కురవి, బయ్యారం మండలాల సరిహద్దు గ్రామాలు అడ్డుగా ఉన్న పాకాల వాగులో గత కొన్ని రోజులుగా ఇసుక అక్రమార్కులు యదేచ్ఛగా సిసిరోడ్ల నిర్మాణాలను, ఇండ్ల నిర్మాణాలకు, బ్రిక్స్ లకు



రవాణా చేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. కురవి మండలం బంగారుగూడెం, చౌటుతండా, బయ్యారానికి చెందిన కొంతమంది బడానేతలు కొంతమంది ప్రతికా విలేఖరుల ముసుగులో అక్రమ ఇసుక రవాణాకు ఆజ్యం పోస్తున్నారు. ఇదంతా అధికారులు తెలిసి నడుస్తుందా లేదా తెలియక నడుస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు తమ పరిధి కాదంటే తమది కాదని రెవెన్యూ మీద పోలీసులు, పోలీసుల మీద రెవెన్యూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారన్నారు. దీంతో అక్రమ ఇసుక రవాణాదారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. దీనిపై బయ్యారం తహశీల్దారు విజయను వివరణ కోరగా పాకాల వాగు తమ హద్దులోకి రాదని, కురవి మండలానికి చెందినదని అక్కడి అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఎస్సై తిరుపతిని వివరణ కోరగా పాకాల వాగులో కురవి, బయ్యారం సరిహద్దు చెందినదిగా ఇది రెండు మండలాల రెవెన్యూ పరిధిలోకి వస్తుంది వారే చూసుకోవాలని తెలిపారు.

## సన్నబియ్యం పంపిణితో పేద ప్రజల్లో ఆనందం

**-మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్**

నల్లబెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి పథకం పేద ప్రజల్లో ఆనందాన్ని నింపిందని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెండో రోజు నారక్కపేట, నాగరాజుపల్లి, మూడుచెక్కలపల్లి, కన్నరావుపేట, రామతీర్ధం, లెంకాపల్లితో పాటు మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి నాణ్యమైన పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా అర్హులకు అందించడమే ఇందిరమ్మ రాజ్యం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, వివిధ శాఖల అధికారులు పార్టీ నాయకులు, రేషన్ డీలర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన పాల్వాయి శ్రీనివాస్

దుగ్గొండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. మండల ంలోని మహ్మదాపురం, మగ్రిపల్లి గ్రామాల్లో గురువారం సన్నబియ్యాన్ని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు సన్నబియ్యం వరంలాంటిదన్నారు. ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, మార్కెట్ కమిటి డైరెక్టర్ దంజ్యానాయక్, మాజీ సొసైటి చైర్మన్ కామ శోభన్‌బాబు, శివాజి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠిచార్జి అమానుషం

చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

భూములను కాపాడుకునేందుకు ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం అమానుషమని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధుకర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూములను కాపాడాల్సిన ప్రభుత్వం బడా సంస్థలకు ఇవ్వడం సరికాదన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సింది పోయి అక్రమంగా చెట్లను నరికివేస్తున్నారన్నారు. దీనిపై విద్యార్థులు న్యాయపరంగా నిరసన తెలిపిదే అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భూముల విక్రయాన్ని విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతామన్నారు.

## నిరుపేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

కురవి,ఏప్రిల్3,ప్రభాతవార్త:



రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ద్యేయమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని అయ్యగారిపల్లిలో సన్నబియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని ఇది వారికి ఎంతగానో తొడ్పడుతుందన్నారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామిలను నేరవేరుస్తూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల మనసులను గెల్చుకున్నారన్నారు. గత పదేండ్లలో రేషన్‌కార్డులు అందజేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహశీల్దారు, మార్కెట్ డైరెక్టర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన పాల్వాయి శ్రీనివాస్

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని గురువారం పట్టణ పరిధిలోని రాజపల్లి గ్రామంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పట్టణ కార్యదర్శి నరసింహరాములు, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గూళ్ల ప్రదీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నం సంతోష్, ఉపాధ్యక్షులు గూళ్ల రాంబాబు, పసునూరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం ఆదిరెడ్డి, గూళ్ల నర్సింహరాములు, మేకల రాములు, కుమార్, గుర్రం రజినీకర్‌రెడ్డి, చొప్పరి రవి, ముత్యం భూమయ్య పాల్గొన్నారు.

## రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



రాగల రెండు రోజుల్లో తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు నల్లబెల్లి మండలంలో భారీ వర్షాలు కురిసి అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి బి.రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు రోజుల్లో కురిసే వర్షాల సందర్భంగా రైతులు మిర్చి, మొక్కజొన్న ఆరబెట్టుకున్నట్లయితే వాటిని బయటినుంచి ఇంట్లోకి తీసుకెళ్లి భద్రపరుచుకోవాలన్నారు. ఆరబోసిన పంటపై వర్షపు నీరు పడకుండా కట్టుదిట్టంగా తార్పలిన్ కవర్‌ను కప్పి పంట తడువకుండా జాగ్రత్త పరుచాలన్నారు. మార్కెట్‌కు తరళించే విషయానికి వస్తే కొన్ని రోజుల తర్వాత మార్కెట్‌కు తరళించాలని ఆమె మండల రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మృదువు స్వాభావి. నిరంబరుడు పాఠశాలలే దేవాలయలుగా భావించే విద్య వేత్త

### బొల్లంపల్లి సాల్మన్ ఉద్యోగవిరమణలో...

### తోటిఅధ్యాపకులు.గ్రామస్థులు



ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని ధామేర గ్రామములో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదవి విరమణ పొందుతున్న సందర్భంగా గ్రామస్తులు సాలోమాన్ మిత్రబృందం అధ్యాపక బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడారు సాలోమాన్ నిరంబరుడు మృదుస్వభావి పాఠశాలలె పరమ వాదిగా భావించే విద్య కుసుమం అని బొల్లంపల్లి సాలో మాన్ విరమణ అవుతున్న క్రమంలో వారు పలికిన మాటలు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మానవతా మూర్తి సాలమాన్ విద్య సేవలో ధరించిన విద్య కుసుమం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో బొల్లంపల్లి మైసవ్వ గట్టయ్య దంపతులకు 43 1964వ సంవత్సరంలో జన్మించగా సల్మాన్ ఎన్నో కష్టాలను అధిగమించి జీతాలు ఉండి కష్టసుఖాలను అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో ముల్కనూరులోని 4 వరకు 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు హుజురాబాద్ లో విద్యను చదివి కరీంనగర్లో ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో డిగ్రీ వరకు చదువగా ఒక్కొక్క కొవ్వొత్తి లక్ష కొవ్వొత్తులకు వెలిగించినట్లుగా నేను ఒక్కడి నే చదివితే లాభాము లేదని తన లాంటి వారిని వేల మందిని తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకోవాలి అనుకున్నారు హనుమకొండ ప్రభుత్వ కళాశాలలో బీఈడీ పూర్తి చేసి 26 12 1996లో యుపిఎస్ పక్కన పేటలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు తర్వాత బాలు నాయక్ తండ . ఘట్లనర్సింగాపూర్ లో పనిచేసే విద్యార్థుల సంఖ్యను ఘననియంగా పెంచడమే కాక వారి భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు నిచ్చనాలు వేశారు సాల్మన్ సేవలు మరువ లేనివాని అన్నారు 06 07 2010 లో హెచ్ఎం గా పదోన్నతి పొంది పిఎస్ ప్రతాపగిరిని పిఎస్ పెద్దతడ తో పాటు పిఎస్ ధామర పాఠశాలలో పనిచేస్తూ ఉపాధ్యాయ బృందంతో అన్యోన్యంగా ఉంటూ ఉపాధ్యాయుల విద్యార్థుల ఆదరణ పొంది దామెర గ్రామంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉదయం పూట ఏడు గంటలకే లేచి బడిబాట పట్టే ఘనత సాల్మన్ సార్ సాల్మన్ సార్ అంటేనే ప్రభుత్వ బడి 2007లో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి తో పాటు జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు ఆర్జెడి డి ఈ ఓ లాంటి గొప్ప విత్తల తోటి ఎన్నో బహుమతులను అందుకున్నారు. డీఈవో నరేందర్ రెడ్డి స్పెషల్ అవార్డులో సత్కరించి ఆగస్టు 6 2017 వ సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని నగదు బహుమతిని కూడా పొంది అట్టి డబ్బులు పిల్లల కోసం ఖర్చు చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు.61 ఏళ్ల మీ జీవితంలో కుటుంబ పరంగా వృత్తి పరంగా సమస్యలు ఎదురైనా అధైర్య పడక ధైర్యంతో విద్యార్థుల భవిష్యత్తుకు పాటలు వేసిన గణనీయమైన చరిత్ర సాల్మన్ సార్ అని చెప్పుకోవచ్చు.....

## అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా ధామేర తరుణ్

### గౌరవ అధ్యక్షులు గా గూడెం శ్యామ్,

### ఏకగ్రీవంగా ఎన్నిహర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు.....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం ఎన్నిక కాగా అధ్యక్షులుగా దామెర తరుణ్. గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యాo ఉపాధ్యక్షుడిగా గూడెం దినేష్, ప్రధాన కార్యదర్శిగా గూడెం నాగరాజు, సంయుక్త కార్యదర్శి గా ఏల్తురి ప్రశాంత్, కోశాధికారి గా గూడెం దినేష్, కమిటీ సభ్యులుగా తాళ్ల పెల్లి రంజిత్ గౌడ్, మడిపల్లి రమేష్, శ్రీరాముల కృష్ణమూర్తి, సందెల శ్రీకాంత్, గూడెం లింగయ్య, ఏల్తూరి గణేష్, గాజుల రమేష్, కానుకుంట్ల శంకరాచారి, దుర్శనపు రాజమోళి, పసుల జగదీష్, మూల బాలకృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు, జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమోళిఆధ్వర్యములో ఎన్నిక కాగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు. గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామం తో పాటు మండలంలోని పెద్దల ఆశీస్సులతో నడుచుకుంటూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడతానని ఈ సందర్భంగా అన్నారు నా ఎన్నికల పట్ల సహకరించిన గ్రామస్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినట్లు వారు తెలిపారు.



## కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సమిండ్ల వీరేందర్ అధ్యక్షతన కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చెవిటి శ్రీను మరియు పాలంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్య లు కలిసి రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన నీటి కాలుష్యం ఎక్కువగా అవుతున్నదని, ఇందువల్ల కలుషిత నీటిని త్రాగడం వలన పిల్లలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని, సురక్షి తమైన నీటిని మాత్రమే త్రాగాలని, ప్రతి నీటి చుక్కను ఆదా చేసి భావితరాలకు అందించాలని అన్నారు. కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ఈ పాఠశాలలో పెట్టడం వలన పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలు ప్రతి ఒక్కరికి కూడా మినరల్ వాటర్ ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ను మనం సక్రమంగా నిర్వహిస్తూ కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీను, ఎన్ స్వప్న, డిహెచ్ఈడబ్ల్యూ స్వర్ణలత, డిసిపియు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ గీత, చైల్డ్ వెల్ఫేర్ సూపర్వైజర్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనిల్ కుమార్, రవి, సంతోష్, ప్రశాంత్, శివరంజని, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులే..

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్..

### కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాటి నాగబాబు

వరంగల్ క్రైం ఏప్రిల్ 3 ప్రభాతవా

మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై వరంగల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాటి నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ సూచనల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం ఐదుగురు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం సేవించిగా వారిపై కేసు నమోదు చేసి వరంగల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ,ఐదుగురుకి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. వారిలో చిన్న రేణుబాబు, రాచుటి బాలచంద్రుడు, భూక్యా కొమురెల్లి లకు రెండు రోజుల జైలు శిక్ష సల్ల రాజేష్, వేమూగంటి రవీందర్ కు ఒక రోజు జైలు శిక్ష విధించగా పరకాల సబ్ జైలుకు పంపించారు. కోర్టు వారితో పాటు మరో 16 మందికి 20,600 రూపాయల జరిమానా విధించారు.






## డీకే నగర్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

### రజాకార్లను తరిమికొట్టిన సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య.

### రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు, 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. గురువారం 40వ డివిజన్ లో డీకే నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు కురుమ సంఘం ఉపాధ్యక్షులు కార్పొరేటర్ మరుపల్ల



రవి ముఖ్యఅతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు పండ్లను పంచి పెట్టినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మరణంతో తెలంగాణ అగ్నిజ్వాలలైయ్ రజాకార్లతో పాటు వారికి తొత్తులుగా వ్యవహరించిన దొరల అరాచకాలు, వెట్టి చాకిరీని ప్రజలు ఎదిరించి, వారిని ప్రారదోలిన్నారు. అటువంటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం చేపట్టడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఉర్సు చెరువు వద్ద నివసిస్తున్న ప్రజలందరూ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టుకోవడం వలన ఆయనను స్మరించుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండే రాజు కార్యదర్శి పోలెపాక మల్లేశం కోశాధికారి కుండె కుమార్ బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్ నాయకులు మరుపల్ల గౌతం పోలేపాక రాజన్ బాబు శెట్టి మోహన్ గజ్జి సాంబయ్య చీర రమేష్ దాసరి రాజు చింతపట్ల ప్రశాంత్ నామాల రాజు సాయినాథ్ ఎండి అమర్ తంటం నరసింహా కవిత రమా విజయ దేవమ్మ సర్వేశం లు ఉన్నారు.

## పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం.

### సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి మేయర్ గుండు జిల్లా కలెక్టర్.

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

పేదలందరికీ సన్నబియ్యం అందించి కడుపు నింపాలనేదే ప్రభుత్వ చేయమని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని గ్రేటర్ వరంగల్ పరిధి 15 వ డివిజన్ మొగిలిచెర్లలో స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కలెక్టర్ డా. సత్య శారద లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్య రాణి ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి కార్పొరేటర్ ఆకుల మనోహర్ డిఎస్డిఓ కిష్టయ్య తహసీల్దార్ రియాజ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం మారింది.. తపాస్‌పల్లి రిజర్వాయర్ ఎండిపోయింది

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :* ప్రభుత్వం మారింది... దీంతో తపస్‌పల్లి రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయింది.... అందులోకి నీళ్ళు వచ్చేలా కృషి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మోడల్ గ్రామం సాల్వాపూర్, బచ్చన్నపేట రేషన్ షాప్‌లలోను సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అధికారులు, డీలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొద్దంతా కష్టపడిన నిరుపేదలు రెండు పూటలా మంచి భోజనం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం సన్న బియ్యంతో పాటుగా నిత్యవసర సరుకులు కొన్ని అందించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. సన్న బియ్యం పంపిణీతో పిడిఎస్ బియ్యం రేషన్ దందాకు ఇక అక్రమ రవాణాకు చెక్ పడుతుందన్నారు. బచ్చన్నపేటలో కొన్ని ప్రాంతాలకు నీళ్ల వచ్చినా మనకు నీళ్ల రావటం లేదని, అందులోకి నీరు వచ్చేలా కూడా తన వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ వచ్చే వానాకాలం వరకు తప్పకుండా తపస్ పల్లికి నీళ్ల తీసుకురావడం, దాని ద్వారా సాల్వాపూర్ కు కూడా వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు. శబాష్ గూడెం నుంచి సాల్వాపూర్‌కి వచ్చే రోడ్డులో అనేక సార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయం పై రెండు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తే బిల్లులు ఇప్పిస్తే చేస్తామని అన్నారు. బచ్చన్నపేటలో చివరి గ్రామం కాబట్టి త్వరగా వేయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలియచేశానని, మరోసారి గుర్తుచేస్తానన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ హక్కుల కోసం అధికారులతో మాట్లాడుతానని, చివరగా ఈ గ్రామం నుంచి ఏమైనా సమస్యలు వస్తే ముందుగా వారి పరిష్కారంకు కృషి చేయాలని మండల అధికారులకు సూచించారు. జనగామ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీపీఓ రామారావు నాయక్, తహాసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో మల్లికార్జున్ , ఎమ్ఆర్ ఐ వంశీకృష్ణ, డీలర్ల సంఘం అధ్యక్షులు తిరుపతి గౌడ్, డీలర్లు యాదగిరి, కాశిపతి, జిల్లా బుచ్చయ్య, రాజమోళి, పుణ్యవతి, కృష్ణవేణి, నాయకులు సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ , ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, చంద్రారెడ్డి, సిద్ధిరాంరెడ్డి, కొండి వెంకటరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, కృష్ణంరాజు, సాగర్ గౌడ్, మునిని రాజు, కీసర లక్ష్మీబాగులు, గూడెపు లత్మశ్రీ, మద్దికుంట రాధా రెడ్డి, ఫిరోజ్ , అజీమ్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.






# పాలకుర్తి చౌరస్తాలో ఆకస్మిక తనిఖీ

*పాలకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గురువారం పాలకుర్తి చౌరస్తాలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు భద్రతపై స్థానికుల నుంచి ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అధికారులే కాక, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి, భద్రతా ప్రమాణాలను అనుసరించాలన్నారు. తక్షణమే స్పందించి, సాయంత్రానికి కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తనిఖీలో ప్రముఖ అధికారులు, ట్రాఫిక్ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

# శ్రీశ్రీ జయదుర్గ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

*జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :* జనగామ జిల్లాకేంద్రంలోని వడ్లకొండ రోడ్డులోని జయదుర్గానగర్ లోని శ్రీశ్రీ జయదుర్గ ఆలయ కమిటీ సభ్యులు 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గాను సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీశ్రీ జయదుర్గ ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా వంగాల మల్లారెడ్డి, కేవీఎల్ఎన్.రెడ్డి, అధ్యక్షులుగా డి.హరిప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా నీలం జనార్దన్, గుజ్జుల నారాయణ, గుర్రపు సదన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా శోభనబోయిన శివరాజ్‌యాదవ్, కార్యదర్శిగా ఇట్టబోయిన కుమార్, కోశాధికారిగా శ్రీరంగ నర్సింహారావు, పూల సుధాకర్, ముఖ్య సలహాదారులుగా దూసరి లక్ష్మయ్య, ఆకుల మల్లికార్జున్, నీలం యాదగిరి, రొండ్ల మల్లారెడ్డి, బింగ మల్లేశం, రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, హరిసేట్, గంగిశెట్టి మనోజ్, కొలిపాక లక్ష్మణ్, గోపిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా దూసరి సత్యం, బింగి రమేష్, రాజు మోటకోటూర్, సహాయ కార్యదర్శులుగా గట్టు అశోక్, శేఖర్, కొలిపాక బాలక్రిష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షుల ఆధ్వర్యంలో 11 సంవత్సరాల శ్రీశ్రీ జయదుర్గ అమ్మవారి ఉత్సవంతోపాటు, శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మ వారి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముహూర్తం తేదీలు నిర్ణయించినట్లు తెలిపారు. మే 2వ తేదీ శుక్రవారం రోజు శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ నూతన దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం జరుగుతుందన్నారు. అలాగే 3, 4వ తేదీలు (శని, ఆదివారం)రోజున శ్రీశ్రీ జయదుర్గ ఉత్సవాలు నిర్వహించడానికై కమిటీ నిర్ణయించడం జరిగిందని ఈవిషయమై జనగామ 8వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గిర్నిగడ్డ ప్రాంతానికి చెందిన శ్రీశ్రీ జయదుర్గ ఆలయంలో జరిగే 11వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.



# బార్ అసోసియేషన్ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ



*జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :* జనగామ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కొలువుదీరింది. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన దండెబోయిన హరిప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఇరిగి అశోక్. మహిళా కార్యదర్శిగా సునీత రాణి. కోశాధికారి ఆలే బాలరాజు, లైబ్రరీ సెక్రెటరీ అన్వరుల్లా, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రెటరీ రెడ్డబోయిన రాజు, కార్యవర్గ సభ్యులుగా చరణ్, శ్రీమాన్, జోత్స్న, రవికుమార్, దాసుతో ఎన్నికల అధికారి శ్రీరామ్ శ్రీనివాస్ ప్రమాణస్వీకారం జరిపించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు దొమ్మాట సురేష్, గుండెల్ని రాజశేఖర్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జఫర్‌గడ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :* జఫర్గడ్ మండలంలోని రేగిటి తండా గ్రామ పంచాయతీలో గల ప్రజాదరణ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ (బాలుర)ను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ్రమ రికార్డులతో పాటు చిన్నారులకు కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలు, భోజన వసతులు, వైద్య, విద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే ఆశ్రమంలోని భోజనశాల, వంట గది, మూత్రశాలలు, వసతి గృహాలు, అధ్యయన గది, పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించి, పిల్లలకు మెరుగైన సంరక్షణ అందించే విధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం 18 సంవత్సరాలలోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ కోసం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. అలాగే అదే మండలంలోని లక్ష్మీనాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని ఏబీ తండాలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రౌండింగ్ పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిని డి. ఫ్లోరెన్స్, గృహ నిర్మాణశాఖ పీడీ మాతృనాయక్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ప్రజాదరణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ పుష్పారాణి, తిమ్మరెడ్డి, పూజిత, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

*జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*



ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చలో హెచ్‌సియు కార్యక్రమాన్ని విజయవంతం చేయకుండా విద్యార్థుల నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని, అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు పోరాడుతున్న విద్యార్థులను విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం అన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అధికార బలంతో అక్రమ అరెస్టులతో ప్రకృతిని నాశనం చేసి భూములను అమ్మాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై హెచ్‌సియు భూములను కాపాడుకోవడానికి ఎంతవరకైనా సిద్ధమన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఆ భూముల వేలాన్ని ఆపాలని అన్నారు. లేనియెడల ఉద్యమాన్ని మరింత తీవ్రతరంచేసి ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో సాయి, రాజు,శ్రవణ్, నరేష్ ఉన్నారు

# పేదలకు సన్నబియ్యం చేరాలన్నదే పార్టీ ఆకాంక్ష

*జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :* పేదలకు సన్నబియ్యం అందరికి చేరాలన్నదే కాంగ్రెస్‌పార్టీ ఆకాంక్ష అని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులోని రేషన్‌షాపులో సన్నబియ్యంను కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ పంపిణీచేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జక్కుల అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని, దానిని జీర్ణించుకోలేని ప్రతిపక్షనాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకో వాలన్నారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసి సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో యండి కమాలుద్దీన్, పిట్టల సతీష్, బెజాడి కేశవులు, లగిశెట్టి శంకర్‌లింగం, కడకంచి రాజు, మచ్చ సందీప్, కందుల చంద్రకళ, కెమిడి స్వప్న, కూరపాటి మాధవి, సులేఘం రాణి, బోనగిరి అండాలు, జంగిటి జయమ్మ, బాల నర్సమ్మ, మోటె రజిత, క్షీరసాగర్ నర్సోజి, డీలర్‌భాగ్యమ్మ పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్శిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని గురువారం సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ హెచ్‌సియు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నాయకులను,సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంటీ అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద నాయకుల మీద నిర్బంధం పెరిగిందని



వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ సంజీవ, కలకోట అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్రయాకలక్ష్మి, లక్కరాజు, ఐటిపాలముల వెంకన్న, పైన గణేష్, నాగరాజు, నర్సింహారాములు, ఎల్లయ్య, వీరన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండలంలోని పాతముగ్దుంపురం కోనాపురం గ్రామాల్లో గురువారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో ప్రజలకు దొడ్డు బియ్యాన్ని అందించారన్నారు. అందుకు భిన్నంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి చేపట్టిందన్నారు. లబ్ధిదారులు నేరుగా ఆయా రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని తీసుకొని పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మాజీ ఎంపిటిసి రాములు, మండల యూత్ అధ్యక్షుడు హరీష్, మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, కల్లెపు రాజశేఖర్, పోలెపల్లి బిక్షపతి, నర్సింహారాములు, అలువాల శ్రీను, మైదం రాకేష్, రంజిత్, సొసైటి సీఈవో రవి తదితరులు పాల్గొన్నారు.

## వైవిధ్య భరితమైన భారత సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని గురువారం జెడ్పిహెచ్‌ఎస్ గురజాల పాఠశాలలో కనురమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్పిత మాట్లాడుతూ భారతదేశం ఒక విశిష్టమైన దేశమని మన దేశంలో విభిన్న సంస్కృతులు సంప్రదాయలు వేష భాషలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రభోదిస్తాయని అన్నారు. 28రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలలో 140కోట్ల మంది ప్రజలు విభిన్న ఆహారపు అలవాట్లు సంస్కృతులు వేష భాషలు కలిగి ఉన్నప్పటికీ ఐక్యమత్యంతో కలిసి ఉంటూ దేశ సమగ్రతను కాపాడుతూ ప్రపంచానికే ఇంద్రధనస్సుల ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ. చంద్రశేఖర్, ఎమ్.ఎ. సాధత్, ఏ. చంద్రకళ, బి. రమేష్, ఎం. రాజేష్, కే. రాహుల్, డి. రమేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

## డా.జగ్జీవన్ రామ్ మహాత్మజ్యోతిరావుపేట జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

డా. జగ్జీవన్‌రామ్ మహాత్మజ్యోతిరావుపేట డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మహనేతల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని అసిస్టెంట్ ప్రొఫేసర్ గద్ద వెంకటేశ్వర్లు, దళిత, ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ అందె రవి అన్నారు. గురువారం ఏప్రిల్ 11న మహాత్మజ్యోతిరావుపేట, కార్యక్రమం ఉదయం 10గంటలకు సెంట్రల్ బ్యాంకు ముందు దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఏప్రిల్ 14న భారత రత్న ప్రపంచ మేదావి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు అయినటువంటి దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను నర్సంపేట డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. నర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుదుగొండ బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కురుమ కులస్తులు డోలు చప్పులతో దొడ్డి కొమురయ్యకి నివాళ్లర్పించి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కంకల రాజు, డివిజన్ స్థాయి కురుమ సంఘం పెద్దలు, యువకులు, మేధావులు, పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంపాట వేయడం సరికాదు

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంపాట వేయడం సరికాదని ఏబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. గురువారం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఏబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం పాటలో ద్వారా అమ్మే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం పని చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములు అమ్మి విద్యార్థులకు నష్టం జరిగే యూనివర్సిటీ భూములు అమ్మి విద్యార్థులకు జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. యూనివర్సిటీ భూమి రక్షించుకునేందుకు విద్యార్థి నాయకులు ధర్నాలు నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థులపై లాఠీ చార్జీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొని సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రాజేష్, చింటూ, నాగరాజు, ప్రమోద్, వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ కమిటి ఎన్నిక

నెక్కొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ కమిటిని గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పసునూటి లక్ష్మీనారాయణ, చైర్మన్ పసునూటి సంతోష్‌కుమార్, వైస్ చైర్మన్ లావుడ్య చిన్న తిరుమల్, ప్రధాన కార్యదర్శిగా బోడ లక్ష్మణ్, కోశాధికారిగా ఉసిల్లపాటి సురేష్, సహాయ కార్యదర్శిగా బాదావత్ సునీల్, కార్యదర్శిగా గట్ల వెంకటేశ్వర్లు, సభ్యులుగా బొల్లెబోయిన పరుశురాములు, దొమ్మటి మనోహర్, పసునూటి యాకయ్య, ఈదునూరి రఘుపతి, మాదారపు వీరస్వామి, రాములు, బాదావత్ మోహన్, మాదారపు మల్లయ్య, రేకుల రాజాలు, లావుడ్య రమేష్‌లను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

దుగ్గొండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఊరటి కొమ్మాలు అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతుడి కుటుంబాన్ని కుమారుడు సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డిలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ ఇట్టబోయిన స్వామి, తోకల నర్సింహారెడ్డి, శంకర్, జంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన**

**కార్యదర్శి లింగారెడ్డి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

విద్యారంగా సమస్యల మీద ప్రభుత్వము మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తూ సమూల మార్పులు తీసుకురావాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. లింగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు పి. రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన లింగారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు అనుసరించిన విద్యారంగా తప్పుడు విధానాల మూలంగానే ఉపాధ్యాయ సంఘాలుగా అనేక పోరాటాలు చేశామని, వాటి ఫలితంగా ఆ ప్రభావము ప్రజల్లోకి వెళ్లి అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గుర్తించి తమ మేనిఫెస్టోలో పెట్టిన విద్యారంగ విధానాలను




ఆహ్వానించామని, కానీ నేటికీ ఆ మ్యానిఫెస్టోలో పెట్టిన విధానాలు అమలులోకి తీసుకురావడం లేదని విమర్శించారు. వారు మేనిఫెస్టోలో పెట్టినట్టుగా బడ్జెట్లో 20!! నిధులు గాని సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు గాని పిఆర్సి అమలు గాని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గాని జిల్లా విద్యాధికారులు ఉపవిద్యాధికారుల పోస్టుల భర్తీ గాని పెట్టినప్పటికీ వాటిని అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికీ అనేక పాఠశాలల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి మనబస్తీ మనబడి పథకం కింద మంజూరి అయిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని వాటిని వెంటనే కొనసాగించి ఆ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఇంకా జీవో నెంబర్ 317 ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, చాలామంది ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రాథమిక విద్యారంగం బలోపేతం కావాలంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు తరగతికి ఒక గది చొప్పున కేటాయించి నియమించాలని డిమాండ్ చేశారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ ప్రసంగాన్ని నియమించి అన్ని సమస్యల మీద చర్చించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఈ. వీరేశం, బి.తిరుపతిరెడ్డి, ఎస్. వీరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఏ. లక్ష్మణ్ నాయక్ లు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్**

*గణపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ధర్మరావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు. జిలుపరపు సాయిలు,లు అన్నారు. గురువారం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో డీలర్ నారగాని ఎల్ల స్వామి గౌడ్ రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల కోసం ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థికపరమైన లబ్ధి చేకూర్చాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు ధనిక పేద తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు ఆకుల సుభాష్ సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ఆకుల సదానందం చింతరెడ్డి సమిరెడ్డి కొడారి బాబు యాదవ్ గండు శ్రీధర్, కేశెట్టి బాబు ఎర్రం మల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టిపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

*గణపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన గడ్డమీది వెంకటేశ్వర్లు గౌడ్ అనే గీత కార్మికుడు గురువారం ఉదయం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లు గౌడ్ రోజువారి పనిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో పైకి వెళ్లిన అనంతరం జారీ కింద పడడంతో నడుముకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో పాటు భుజం తొడ భాగంతో పాటు పక్కటెముకలు విరిగిపోవడంతో పరిస్థితి విషమంగా ఉంది. నిరుపేద గీత కార్మికుడైన వెంకటేశ్వర్లు గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్

## మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మున్నూరుకాపు సంఘం**

**జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్**

*గణపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



మున్నూరు కాపు సామాజిక వర్గం పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్ గురువారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ పరేడ్ మైదానంలో "మున్నూరు కాపు మహా గర్జన" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని భారీ బహిరంగ సభను నిర్వహించడానికి ముందు ఏప్రిల్ 13న నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంపత్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ముఖ్య మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా కమిటీ అనుబంధ సంఘాల కమిటీలు ఉద్యోగ, యువజన, రైతు, మహిళ, విద్యార్థి , సాంకేతిక, సోషల్ మీడియా బాధ్యులు, మండల అధ్యక్ష ,కార్యదర్శులు గ్రామ అధ్యక్ష ,కార్యదర్శులు తప్పనిసరిగా పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## గీతా కార్మికుడు వెంకటేశ్వర్లును ప్రభుత్వం ఆదుకోవాలి

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన**

**విభాగం అధ్యక్షులు బండి నాగరాజు గౌడ్**

*గణపురం ఏప్రిల్ 3 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గడ్డమీది వెంకటేశ్వర్లు గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా తీవ్ర గాయాలైన వెంకటేశ్వర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బండి నాగరాజు గౌడ్ లు డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు గీత కార్మిక వృత్తిపై ఆధారపడి తన కుటుంబాన్ని పోషించుకునే వాడని అనుకోకుండా జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. తీవ్ర గాయాలయి పరిస్థితి విషమంగా ఉన్న వెంకటేశ్వర్లు ను ప్రభుత్వం ఆదుకోవాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు, గౌడసంఘాలు తమ వంతు సహాయం చేసి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను అండగా ఉండాలని బండి నాగరాజు కోరారు.

## జయశంకర్ వార్త

## ఆధ్యాత్మిక చింతన, దైవ సేవతో మానసిక ప్రశాంతత

**శివాలయ నిర్మాణ కమిటీ**

**అధ్యక్షుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి**

**ఆలయ పునర్నిర్మాణం కోసం బీరవోలు**

**దంపతులు రూ 2 లక్షల విరాళం**

*చిట్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*



ఆధ్యాత్మిక చింతన, దైవ సేవ లో భక్తులు తరించాలని, వాటితో మానసిక ప్రశాంతత అలబడుతుందని మండలంలోని నవాబుపేట శివాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. గ్రామంలో పునర్నిర్మాణం చేపట్టిన శివాలయ కమిటీ కోసం మండల కేంద్రానికి చెందిన బీరవోలు నిర్మల త్రిలో కేంద్రారెడ్డి పుణ్య దంపతులు రూ 2 లక్షల విరాళాన్ని అందజేసి తమ దైవభక్తిని చాటుకున్నారు. శిథిలావస్థకు చేరుకున్న శివాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేశారు. దైవభక్తి కలిగిన వ్యక్తులను ఆలయ పునర్నిర్మాణం పూర్తి చేసేందుకు విరాళాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఉన్న శివాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులంతా ఐకమత్యంతో కలిసి రావాలని కోరారు. పునర్నిర్మాణం కోసం బీరవోలు దంపతులు అందించిన విరాళానికి ఆయన స్పందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. శివుడి ఆజ్ఞతో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు మోతుకూరి నరేష్, సర్వ శరత్ కుమార్, మందల రాఘవరెడ్డి, కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పన వేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి , చెక్క నరసయ్య, ప్రధానార్చకులు రఘునందన్ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చల్లగరిగ గ్రామ యూత్ అధ్యక్షుడిగా కట్ల మహేష్. ముందు నాగోల్

*చిట్యాల, ఏప్రిల్ 3 ప్రభాత వార్త :*

మండలంలోని చల్లగరిగ గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల యూత్ అధ్యక్షుడు అల్ల కొండ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడిగా కట్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా దూడపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా దూడపాక సురేందర్, సహాయ కార్యదర్శులుగా వినగానీ సురేష్, గొల్లపల్లి నగేష్, కార్యదర్శిగా ఆ ల్లె ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా గువ్వ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అల్ల కొండ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి రాజు, మండల యూత్ నాయకులు గోపగాని శివ, చిరంజీవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త: పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని తానంచర్ల గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికి ఉచితంగా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదల కడుపునిండా అన్నం పెట్టాలన్నదే ప్రభుత్వ ద్యేయమన్నారు. గత పాలకులు ప్రజల అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. సబ్బండ వర్గాలు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, నూకల అభినవ్‌రెడ్డి, అప్జల్, తాజుద్దిన్, రవినాయక్, ఐలమల్లు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ హక్కులను బిజెపి హరిస్తుంది

కురవి,ఏప్రిల్3,ప్రభాతవార్త:



రాజ్యంగం కల్పించిన హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తుందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని బిబినాయక్‌తండా, కందికొండ, సుదనపల్లి, కొత్తూరు, బంజరతండా, అయ్యగారిపల్లి గ్రామాల్లో ప్రతిష్ట చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కురవి ఆలయ చైర్మర్ కొర్ని రవీందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, బండి శ్రీనివాస్, బలగాని శ్రీనివాస్, రజినికాంత్, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, బాదే వీరభద్రం, అనిల్, శ్రీధర్, జనార్ధన్‌రెడ్డి, సతీష్, సైదులు, వేణు, నాగేష్, బిల్య తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీతో నిరుపేదల ఇంట్లో ఆనందం

**జగ్గుతండాలో సన్నబియ్యం పంపిణి ప్రారంభం**

బయ్యారం,ఏప్రిల్3,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యంతో పేదల ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుందని సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించగా జగ్గుతండాలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 10లక్షల ఆరోగ్యశ్రీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్, 2లక్షల రుణమాఫి, వరి ధాన్యానికి రూ.500బోనస్ ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. ప్రతి నెల రేషన్‌కార్డుల ద్వారా కార్డులో ఉన్న ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, మండ నాగరాజు, గుంజ వీరస్వామి, లక్ష్మి, మల్లయ్య, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పండ్ల తోటలపై దృష్టిసారించాలి

**జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:

పండ్లతోటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ పంటలపై దృష్టిసారించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికరి జినుగు మరియన్న అన్నారు. గురువారం మండలంలోని చౌలాతండా, తాళ్లఊకల్ తదితర గ్రామాల్లో సాగులో ఉన్న ఆయిల్‌ఫామ్, మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయాలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించి మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యాన, మల్బారి, కూరగాయాలు, పూలు తదితర పంటలు సాగుచేయాలన్నారు. అట్టి వివరాలను తెలిపే కరపత్రాలను విడుదల చేశారు. ఒక టన్ను ఆయిల్‌ఫామ్ గెలల ధర రూ.21వేలు ఉంటుందన్నారు. పంటసాగులో సేంద్రియ పద్ధతులు పాటించాలన్నారు. మామిడి, జామ, ఫ్రూట్ బాగింగ్, ఆయిల్‌ఫామ్ తోటలో నల్లకొమ్ము నివారణ, వేసవిలో పంటల సాగులో పలు మెళకువలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరహరి, నగేష్, బాలాజి, ఆయిల్‌ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలిని తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ

**-మరిపెడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్‌కుమార్**

మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:



పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకలి తీర్చేందుకే తెలంగాణ ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డులకు ఉచిత సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని మరిపెడ మండల రెవెన్యూ అధికారి శరత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట, ఉల్లెపల్లి గ్రామాల్లో ప్రభుత్వ చౌకధరల దుకాణంలో ఉచిత రేషన్ సన్నబియ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన తెల్లరేషన్‌కార్డుదారులు ప్రతి ఒక్కరు ఉచిత సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్‌డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. రేషన్‌డీలర్లు సమయపాలన పాటిస్తూ కార్డుదారులకు సక్రమంగా రేషన్ బియ్యాన్ని సరఫరా చేయాలన్నారు. వారి వెంట రేషన్ డీలర్ రాసమల్ల దాసయ్య, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు, తెల్లరేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:

మండలంలోని గుండెపూడి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపూడి గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం మినరల్ ప్లాంటు ఏర్పాటు చేయడమే అన్నారు. జాతీయ ఉపాధిహామి నిధుల కింద గుండెపూడి నుండి సబ్లెడు మద్య రోడ్డు పనులు పూర్తిచేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ సపరేట్‌గా వెయ్యాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను విడుదల చేయాలని, కొత్త జాబ్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. సమస్యలు త్వరితగతిన పరిష్కరించని యెడల దశల వారి ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, ఇమాంసాబ్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌పై ఏసిబి దాడులు నిర్వహించాలి

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు**

**బోడ రమేష్‌నాయక్ డిమాండ్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్3,ప్రభాతవార్త:



మహబూ బాబాద్ మున్సిపాలిటి కమిషనర్ తన పదవీకాలం దగ్గర పడుతుండడంతో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నాడని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆరోపించారు. గురువారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొను కలసి మున్సిపాలిటిలో జరుగుతున్న అక్రమాలపై వినతిపత్రం అందజేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో లే అవుట్‌లు లేకున్నా ఇంటి నిర్మాణాలకు అక్రమ మార్గంలో పర్మిషన్‌లు ఇస్తున్నారని సామాన్యులు చెప్పులు అరిగేలా తిరిగినా ఏ ఒక్క పని కావడం లేదని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. భూక్య లాల్‌సింగ్‌నాయక్, బాలాజినాయక్, భూక్య శ్రీనునాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్3,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరెట్‌లో అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారితో కలసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. వెట్టిచాకిరి విముక్తి, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి.నర్సింహస్వామి, మైనార్టీ,ఎస్సి సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, బిసి కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాల విద్యార్థుల పోస్ట్ ఆఫీస్ సందర్శన

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3



మండల కేంద్రంలోని వాగ్దేవి పాటశాల విద్యార్థిని విద్యార్థులు స్థానిక పోస్ట్ ఆఫీస్ నూ గురువారం సందర్శించారు పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందుతున్నాయో దాని స్థాపన ఇనుగుర్తి లో ఎప్పుడు ప్రారంభించారు బాలికల,వయో వృద్ధులకు,పెద్దవారికి ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఇప్పటివరకు పోస్ట్ ఆఫీస్ లో ఎన్ని ఖాతాలు ఉన్నాయనీ భి పి ఎం పోస్టుమాస్టర్ ను అడిగి తెలుసుకోన్నారు ఈ కార్యక్రమంలో ఏ బి పి యం సలీం, ఉపాధ్యాయులు చిన్నాల కట్టయ్య చిన్నాల కట్టయ్య,అప్సర,నవ్య, శిరీష,సైనస్ తదితరులు పాల్గొన్నారు

## 2వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### ప్రగతిశీల జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య పిలుపు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3



ఈనెల 5వ తేదీన నారాయణపేట్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు మండల కేంద్రంతో పాటు చిన్న ముప్పారం గ్రామంలో రాష్ట్ర మహాసభ గోడపత్రికను గురువారం పంచాయతీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు కలరని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో అన్ని రకాల పనులు చేస్తున్నారని అటువంటి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తుందని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సౌకర్యాలు కల్పించి పర్మినెంట్ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని 15 నెలలైనా వారి గురించి అతీగతి లేదని అదేకాక రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తుందని దుయ్యబట్టారు కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతినిత్యం పోరాటం చేయాలని అందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గం తరఫున పోరాటం చేస్తుందని భవిష్యత్తు పోరాటాల నిర్మాణం కొరకు మహాసభను జరుపుకున్నదని ఏప్రిల్ 5న జరిగే రాష్ట్ర రెండవ మహాసభలలో గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీపీ కార్మిక ఎల్లయ్య, ఉమా, సోమక్క, పార్వతి, దేవేంద్ర, వీరయ్య,లక్ష్మయ్య,కొమురమ్మ, ఏల్లమ్మ, మల్లయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## సాగునీటిపై విమర్శలు అవాస్తవం.

తొర్రూరు,ఏప్రిల్ 02,ప్రభాతవార్త,



సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని పంటలు ఎండిపోకుండా నియోజకవర్గం మొత్తం ప్రభుత్వం నీటిని విడుదల చేస్తున్న ప్రతిపక్షాలు మాత్రం ఎమ్మెల్యే ఏమి చేయడం లేదని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.మండలంలోని కస్నా తండాలో నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు ఆవాస్థవాలు ప్రచారం చేయడం సిగ్గు చేట్టు అని అన్నారు. ప్రజాప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని విమర్శించారు. ఇప్పటికైన ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, వెంకన్న, సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేష్, మల్లారెడ్డి ,వెంకన్న యాదవ్,శ్రీనివాస్,నరసింహ,మురళీ,మధుసుదన్,భగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణా..

### పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట.ఏప్రిల్ 3,ప్రభాత వార్త.



ప్రభుత్వం గత నెల రోజుల నుండి ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాలని మండలంలోని ఆకేరు వాగు ప్రాంతమైన జయపురం,కౌసల్యాదేవపల్లి, రామన్నగూడెం శివారులో ఇసుకను అరికట్టేందుకు రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేకమైన చెక్ పోస్ట్ నిర్వహించి ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేశారు.అయితే గత మూడు రోజుల క్రితం ఒక్కసారిగా చెక్ పోస్ట్ లు అధికారులు ఎత్తివేయడంతో మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది.దీనిని నియంత్రించే అధికారులు చేతులెత్తేయడంతో మండలంలో వందలాది ఇసుక ట్రాక్టర్లతో ఇసుకను తోడుకుంటున్నారు.ఒక్కసారిగా చెక్పోస్ట్ ఎత్తివేయడం ఎవరూ పట్టించుకోకపోవడంతో మండలంలోని రామన్నగూడెం నరసింహుల పేట గ్రామంలోని ఇసుక ట్రాక్టర్ నిర్వాహకులు అతివేగం రాత్రులు నిద్ర లేకుండా చేయడంతో సంబంధిత మండల కేంద్ర ప్రజలు గ్రామ అధికారులను ఇసుకను రవాణాను,అతివేగం ఇష్టానుసారం స్పీడుతో మెయిన్ రోడ్డు కాకుండా సందులలో వచ్చి ట్రాక్టర్ లు అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరో అని అధికారులకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికైనా సందుల్లో ఇసుక రవణా ను నిలుపుదల చేయాలని లేని పక్షంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని మండల కేంద్ర ప్రజలు ఆరోపిస్తున్నారు.

## సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం

తొర్రూరు,ఏప్రిల్ 03,ప్రభాతవార్త,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాష్టట ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.కీ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరపేద కుటుంబానికి సన్నబియ్యం అందించాలనే లక్ష్యతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని,ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నేరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలు చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.సన్నబియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయ్‌పాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగ సురేందర్ రెడ్డి,రొంగరి రేవతి శంకర్,కిషన్ యాదవ్,వెంకన్న యాదవ్,ముద్దసాని సురేష్,మనోహర్,జలగం వెంకన్న,యూత్ పట్టన అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

నెల్లికుదురు,ఎప్రిల్ 3,ప్రభాతవార్త



సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మద్ది బుజ్జమ్మ,రమాదేవి,చైతన్య కుమార్ డీలర్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ.....దేశవ్యాప్తంగా ఎక్కడా లేని సన్న బియ్యం పంపిణీ తెలంగాణలో ప్రారంభమైందని తెలిపారు. ప్రతి వ్యక్తి కడుపునిండా తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సన్నబియ్యం పథకం

### మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3



గ్రామాలు తండాలలో నివసించే పేదవారు ఆత్మ గౌరవంతో బుక్కెడు బువ్వ తిని బ్రతకాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టారని మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండలంలోని కోమటిపల్లి, గ్రామంలో గురువారం రోజున ఆర్ఐ నరసింహారావు తో కలిసి ప్రారంభించారు అలాగే చిన్ననాగారం గ్రామం లో జిల్లా ప్రచార కోఆర్డినేటర్ భైరు అశోక్ గౌడ్, చిన్న ముప్పారం గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు శివాజీ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, తుమ్మనపల్లి సతీష్, కామినేని సురేష్, దాసరి ప్రకాష్,భైరు శ్రీనివాస్,కొయ్యడి యాకాంతం, కొట్టం యాకమూర్తి,భైరు యాదగిరి, రాజేష్, వెంకన్న,భైరు వినయ్, బత్తిని ఐలయ్య ఆయా గ్రామాల డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నర్సింలపేట,ఏప్రిల్ 3,ప్రభాతవార్త



నర్సింహుల పేట మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను గురువారం యాదవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నైజం తూటాలకు నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్యని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్వరలో మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రేఖ అనిల్,నిమ్మల శ్రీను,వంగ సతీష్,సురబోయిన సందీప్, సతీష్,వీరన్న,మేకల కుమార్, గణేష్ పాల్గొన్నారు.

## గూడూరులో దొడ్డి కొమురయ్య జయంతి

*గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను గూడూరులో గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గూడూరు జాతీయ



రహదారి పక్కన గొల్లగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య అమర్‌రహే అంటూ నినదించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గూడూరులో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు సహకరించిన పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు బీర అశోక్, విగ్రహ కమిటీ అధ్యక్షుడు కుండె కిషన్, మాజీ ప్రజాప్రతినిధులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, ఆరె వీరన్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంసిపిఐయు నాయకులు ఎండి యాకుబ్‌పాషా, పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, బీర కుమార్, మెరెడ్డి సురేందర్, గుండెబోయిన మల్లేష్, నూకల సురేందర్, నూకల ఉపేందర్, విగ్రహదాత బీర భిక్షపతిలతో పాటు పలువురు విగ్రహ కమిటి ప్రతినిధులు, కురుమసంఘం నాయకులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఎడ్ల బండ్ల ర్యాలీ

*కేసముద్రం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

రైతుల ఉత్పత్తులు వ్యవసాయమార్కెట్‌లోనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసిటియు ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో



ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు వేబ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేయడం వల్ల ఎడ్లబండ్ల హమాలీలు, దడువాయిలు ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా దీనిని నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాలని లేనితీరుకు దశలవారీ ఆందోళనలు చేపడతా మన్నారు. ఎడ్లబండ్ల ర్యాలీ వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సామ ప్రభాకర్‌రెడ్డి, బనోతు కిషన్, సామ శ్రీనివాస్‌రెడ్డి, ఆది లక్ష్మణ్, సామ వెంకన్న, గుగులోతు భీమా, వేల్పుల వెంకన్న, అంగోత్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

*గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ, లక్ష్మీతండా, కోబల్‌తండా, బొల్లెపెల్లి, గుండెంగ గ్రామాలకు చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను గురువారం అందజేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సహకారంతో వీరికి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, హెచ్ శివకృష్ణ, మల్లేష్, శీను, భాస్కర్, మంజ, వెంకన్న, రమేష్, చందు, నవీన్, రవి, వీరేష్, మోహన్ పాల్గొన్నారు.



## కార్మికులు హక్కుల సాధన కోసం పోరాటం

*కేసముద్రం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

కార్మికుల హక్కుల సాధన కొరకు పోరాటాలు చేస్తూ కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను కాపాడుకోవాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు.



యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ యార్డు, మిల్లులు, ట్రేడింగ్ కంపెనీలలో పని చేసే దడువాయి, హమాలీ, కూలీ, బండి హమాలి కార్మికులు పని కోల్పోతున్న దృష్ట్యా కార్మికులందరు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వేబ్రిడ్జిల వద్ద కొనుగోళ్లు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బట్టు నాగేశ్వర్‌రావు, కొట్టం అంజయ్య, ఇఫ్టు నాయకులు బట్టమేకల రాజు, బండి రాజు, మంగిలాల్, కృష్ణ, నాగేంద్రబాబు, రాజు, శ్రీను, జిలాని, వెంకన్న, బిచ్చ, ప్రవీణ్, సంజీవ, సూరయ్యచ యాకయ్య, ఐలయ్య, రాధక్క, తార తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మెమోలు

*కేసముద్రం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీ పాఠశాలలో విధినిర్వహణలో సమయ పాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసినట్లు ఎమ్మీఓ కాలేరు యాదగిరి తెలిపారు. వీరిద్దరిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం ఆ పాఠశాలను సందర్శించి విచారణ జరిపినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు పద్మశ్రీ, రాజు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నట్లు విచారణలో నిర్ధారణ కాగా వారికి సంజాయిషి మెమోలు జారీ చేయడంతో పాటు ఒకరోజు వేతనం కూడా నిలిపివేస్తున్నట్లు ఎమ్మీఓ తెలిపారు. ఉపాధ్యాయులు ఎవరైనా సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు.

## గూడూరులో శివాజి వర్ధంతి

*గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

యుద్ధ వీరుడు ఛత్రపతి శివాజీ 345వ వర్ధంతిని గురువారం గూడూరులో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యయనవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్యతో పాటు మోకాళ్ల వెంకన్న, వీరస్వామి, లచ్చయ్య పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సాయం

*గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు అక్కడి పృథ్వియూత్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం ఆర్థికసాయమందించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేర్గు రాజు కుటుంబ సభ్యులకు రూ.15 వేలు, మడిపెద్ది భద్రమ్మ కుటుంబానికి రూ.3వేలు, ఆగబోయిన పెద్ద బుచ్చమ్మ కుటుంబానికి రూ.3వేలు ఆర్థికసాయమందించి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు యూత్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం శ్రీనివాస్, అమ్రాజు భాస్కర్, బత్తుల రమేష్, పుల్లూరు రాజు, అశోక్, చంద్రశేఖర్, సుధాకర్, ప్రవీణ్, శ్రీనివాస్, అనిల్, రాజు, హరీష్ పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ మహిళల పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ నిర్వహించే పోటీలలో ఈ జట్టు



పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులను కేయూ వి సి ఆచార్య ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అభినందించారు




## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*గంగారం ఏప్రిల్03 ప్రభాతవా*

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని,గంగారం కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కోమట్లగూడెం రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు,రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం వల్ల పిడిఎస్ బియ్యం దళారుల చేయికి పోయే అవకాశం ఉండబోదన్నారు ఈ పథకాన్ని మండల ప్రజలు అందరు వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ,జడ్పిటిసి ఈసం రామ,మాజీ ఎంపీపీ సరోజన జగ్గారావు,యూత్ అధ్యక్షుడు, మూడిగా విజయ్,జున్ను అశోక్,రేషన్ డీలర్,స్రవంతి రామారావు,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## ఇల్లందులో 17న జరిగే బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

*గంగారం ఏప్రిల్ 03ప్రభాతవా*

ఎస్టీ లలో వర్గీకరణ కోసం ఈ నెల 17 న ఇల్లందులో జరిగే బారి బహిరంగ సభ కరపత్ర అవిష్కరణను గంగారం మండల కేంద్రంలో



,జాతీయ కన్వీనర్,రమానాల లక్ష్మయ్య,రాష్ట్ర కార్యదర్శి,బూర్క యాదగిరి,గురువారం ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్టీ లలో వర్గీకరణ చేయాలని 17 న ఇల్లందులో నిర్వహించే బహిరంగ సభను ఆదివాసీ ఉద్యోగ సంఘాలు,నాయకులు,యూత్ నాయకులు మహిళ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షుడు,సువర్ణపక వెంకటరత్నం,వట్టం కన్నయ్య, పెనుక వెంక్కన్న,కల్తీ రమేష్ పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రెహ్మాన్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎస్ఎమ్ రెహ్మాన్‌ను కేయూ విసి రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ రెహ్మాన్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్నారు డాక్టర్ రెహ్మాన్‌ను పలువురు అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది అభినందించారు.



# యూడీఐడీ పోర్టల్‌లో తప్పులు దొర్లకుండా నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెర్ప్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలు, మీసేవా ఆపరేటర్ లు, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులతో యునిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యుడీఐదీ) సదరం (21డీ) క్యాంపులపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యునిక్ డిసెబిలిటీ ఐడీ (యూడీఐడీ) కార్డుల జారీలో వెబ్సైట్ ద్వారా కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తోందని, అలాగే ఇదే పోర్టల్‌లో పీడబ్ల్యూడీ లాగిన్ మాడ్యూల్ లో దివ్యాంగులకు సంబంధించిన వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఈ పోర్టల్ లో దివ్యాంగుల పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా స్పష్టంగా, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పీడబ్ల్యూడీ యాక్ట్ 2016 ప్రకారం అనర్హులకు ఈ డిసెబిలిటీ కార్డులను ఇస్తే, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అంతకుముందు వారందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలతో



ఇందిరమ్మ ఇళ్లు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, పింఛన్లు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితరాలపై సమీక్షించారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 12మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్, గ్రౌండింగ్ ప్రక్రియను సత్వరమే పూర్తిచేయాలన్నారు. అలాగే ప్రజాపాలన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా సర్వేను, యాప్‌లో వివరాల నమోదు వంటి వాటిని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక తరలింపులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఆయా రూట్ లలో సజావుగా నిర్వహించాలని, అలాగే ఇసుక ట్రాక్టర్‌లకు జీపీఎస్ ఖచ్చితంగా ఉండాలని, ఏ గ్రామానికి ఇసుకను తరలిస్తున్నారో ఆ రాకపోకలకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా 157 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వాటిలో అందుకు కావలసిన ప్యాడి క్లీనర్లు, గన్ని సంచులు, కాంటాలు, తదితర మౌలిక వసతులను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో గల వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, శాశ్వత వలస పింఛన్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు బీమా దరఖాస్తులను ఈ నెల 10 లోగా పూర్తిచేయాలన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియలో విద్యార్థుల కొలతలను త్వరగా తీసుకోవాలని, కొలతలు అయిపోయిన వాటివి దర్జీలు నాణ్యతతో కుట్టు పని మొదలుపెట్టాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ కింద నిర్దేశించిన లక్ష్యాలను మేరకు పనులు పూర్తిచేయాలని, ఎల్‌ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, వేసవి కార్యాచరణ ప్రణాళికను సరైన విధంగా అమలు చేయాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, నర్సరీలను సక్రమంగా నిర్వహిస్తూ, మొక్కలను సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కడియంకు గుణపాఠం చెప్పే సమయం త్వరలోనే ఉంది

**- అభివృద్ధికి 800కోట్లు అంటూ అబద్దపు ప్రచారం..**

**- 8పైసలుకూడా తీసుకరాలే..!**

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిదివందల కోట్లు అంటూ అబద్దపు ప్రచారం చేసుకుంటున్నాడని.. కోట్లు కాదు కదా ఎనిమిది పైసలు కూడా తీసుకొని రాలేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రజతోత్సవ సభ సన్నాహక సమావేశం గురువారం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పార్టీ నాయకత్వం, రైతులు, కార్మికులు, మహిళల అభివృద్ధికోసం చేసిన కృషిని, తెలంగాణ రాష్ట్రసాధనలో బీఆర్ఎస్‌పార్టీ పోషించిన కీలక పాత్రను వివరించారు.

**- అభివృద్ధికి 800కోట్లు అంటూ అబద్దపు ప్రచారం..: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధికోసం 800కోట్లు అంటూ అబద్దపు ప్రచారం చేసుకుంటున్నాడని, కోట్లు కాదు కదా 8పైసలు కూడా తీసుకొని రాలేదన్నారు. ఇప్పటి వరకు స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి మొత్తం కేవలం నేను, డాక్టర్ రాజయ్య చేసింది మాత్రమేనని తెలిపారు. మోసం చేసి కడియం శ్రీహరి టికెట్ తెచ్చుకుంటే కేసీఆర్ కోసం మీరంతా ఆయనను గెలిపిస్తే మోసంచేసి పార్టీ మారినందుకు ఆయనకు గుణపాఠం చెప్పే సమయం అతిత్వరలోనే ఉందన్నారు. బీఆర్ఎస్



పార్టీ 20ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తోంది. రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టులు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, మహిళల భద్రతకోసం షీటీమ్స్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. ప్రజలకు నమ్మకమైన పాలన అందించడం బీఆర్ఎస్ విధేయత" అని ఆయన తెలిపారు. అలాగే, రాబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి, ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ విజయాలను తెలియజేయాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ పాత్ర గురించి వివరించాలని, అలాగే ఈనెల 27వ తేదీన జరిగే సభకు స్టేషన్‌ఘనపూర్ నుండి 30వేలకు తగ్గకుండా వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

**- ప్రజాసంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన పార్టీ బీఆర్ఎస్..: మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

బీఆర్ఎస్ పార్టీ స్థాపన నుండి ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తూ, తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా మన రాష్ట్రం ఏర్పడింది. బీఆర్ఎస్ పార్టీ రైతు, కార్మిక, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసింది. మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మీ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. రజతోత్సవ సభలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ మరింత బలంగా ముందుకు సాగాలి" అని ఆయన పేర్కొన్నారు. అలాగే, పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి నుండి శక్తివంతంగా పనిచేసి, ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ, పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమావేశానికి ఎర్రోళ్ల కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, దొనికల రమాదేవి, లింగాల సింధురెడ్డి, గవ్వాని నాగేశ్వరరావు, లోక్కుంట్ల సృజన్, ముక్క పరుశురాములు, కొర్ర రాజేందర్ నాయక్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ



కన్వీనర్లు, మండల ఇంచార్జిలు, పార్టీ కోఆర్డినేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. దోపిడి వ్యవస్థ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా యువతను కూడగట్టుకుని దొరలు, భూస్వాములపై పోరాటం చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని ఆయన ఆశయాలను నేటి యువతరం స్పూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ృ, బిసి సంక్షేమ అధికారి శైలజ, యాదవ, ఇతర కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*వేలేరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త.*



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వేలేరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు ఇందులో భాగంగా వేలేరు మండలకేంద్ర సోడాషపల్లి, గ్రామాలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల వివరించడం జరిగింది. అదేవిధంగా ఎత్తిపోతకల పథకం ద్వారా మల్లన్న సాగర్ నుండి వేలేరులోని ఆయకట్టు ప్రజలను సస్యశ్యామలంగా ఉంచడానికి ప్రయత్నిస్తానని చెప్పడం జరిగింది. మరి వివిధ గ్రామాలలో కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అసంపూర్ణంగా ఉన్న బడులను స్మశానవాటికలను తిరిగి అభివృద్ధి చేయడానికి అంగీకరించడం జరిగింది. ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని కోరడం జరిగింది ఎవరైనా ఈ సన్న బియ్యాన్ని అమ్మడం గాని కొనడం గాని చేసినట్లయితే చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. అని వివరించడం జరిగింది. రెండు కిలోల బియ్యం తీసుకొచ్చిన ఎన్టి రామారావు గారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆకలిని గైకొని వారికి సన్నబియాన్నే అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్, మండల ఎమ్మార్వో కోమి, మండల ఎంపీడీవో ప్రసన్నలక్ష్మి ృ,, మండల ఎస్సై ఏ సురేష్ సివిల్ సప్లై ఆఫీసర్ గారు పాల్గొనడం జరిగింది.

# దొడ్డి కొమురయ్య జీవితం ప్రతీఒక్కరికీ స్పూర్తిదాయకం

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

దొడ్డి కొమురయ్య జీవితం ప్రతీఒక్కరికీ స్పూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం జిల్లాలోని హైదరాబాద్‌రోడ్ లో గల కళ్లెం కమాన్ వద్ద వెనుకబడిన తరగతులశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడుదొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరా స్వామి, కురుమ కుల సంఘం నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికొమురయ్య త్యాగం మరువలేనిది

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరవలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన పోరాట యోధుడని గుర్తుచేశారు. ఆనాడు నాలుగువేల మంది అమరులయ్యారని, అలాగే ఇరవైలక్షలమందికి భూమిని పంపిణీ చేశారన్నారు. తెలంగాణ సాయుధపోరాటంలో దొడ్డికొమురయ్య పాత్ర ఎనలేనిదని కొనియాడారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ పాఠశాలను సందర్శించిన ఎంఈవో

*చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలను ఎంఈవో బైరి సరళ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు అన్ని ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని సూచించారు. ఈ వేసవిలో అని న్ని పాఠశాలలు ఒంటి పూట బడులు నడపాలని, అలాగే అన్ని పాఠశాలల ఫార్మెటివ్ సమ్మెటివ్ పరీక్షలు విద్యార్థుల మార్కుల వివరాలను తొందరగా ఆన్‌లైన్ చైయాలని సూచించారు. యూడైస్ ఫార్మెట్‌ను ఎంఆర్‌సి కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ పాఠశాల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అనిల్, సీఆర్పి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ విషయంలో రాజీ పడోద్దు

*చెన్నారావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

విద్యార్థినీల రక్షణ విషయంలో ఉపాధ్యాయునీలు ఏమాత్రం రాజీ పడోద్దని ఎంఈవో బైరి సరళ అన్నారు. చెన్నారావుపేట కస్తూర్బా గురుకుల పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సెప్టి అండ్ సెక్యూరిటీ ఆడిట్లో భాగంగా గురువారం సందర్శించారు. పాఠశాల స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, తరగతి గదులను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సలహాలు సూచనలు అందించారు. అలాగే కస్తూర్బా పాఠశాల విద్యార్థులు సాధించినటువంటి విజయాలను ప్రచురించినటువంటి పుస్తకాము కస్తూరి విజయాలను విద్యార్థులకు అందజేయడం జరిగిందని పాఠశాల విద్యార్థులందరు ఈ విజయ గాధలను చదివి ఇన్స్పిరేషన్ తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని ఎం.జ్యోతి, ఉపాధ్యాయులు షహీన రజిత, రజిని, పల్లవి, రజిని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గురువారం పంపిణి చేశారు. చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామ శివారు హరియానాయక్‌తండాకి చెందిన బాదావత్ అమ్రు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్‌ఫండ్ 14 వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిచేరు రాజేందర్, తూటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వామినాయక్, నాయకులు బాదావత్ వీరు, బాదావత్ పెద్ద వీరు, భూక్య సురేష్, బాదావత్ బాలునాయక్, తేజావత్ భద్రు, మాలోతు పూల్‌సింగ్, ఇస్లావత్ వీరునాయక్, లావుడ్య రాంసింగ్, తేజావత్ శివకిషోర్, కరెడ్ల శివ, భీమానాయక్, దేవానాయక్, గొడిశాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మాజి ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య 98వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, చెల్పూరి మొగిళి, కాట్ల యాకయ్య, యార శ్రీనివాస్, అన్న లక్ష్మణ్, చిలువేరు నారాయణ, పాలకుర్తి వేణు, కక్కెరకొండ మల్లయ్య, అన్న లింగయ్య, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల పనితీరు ప్రశంసనీయం

*నెక్కొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ, విద్యారంగాలలో తమ వంతు చేయూతను అందించడం ప్రశంసనీయమని నెక్కొండ మండల అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగపల్లి శ్రావణ్‌కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట హైస్కూల్‌లో గురువారం మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, మార్కర్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థి సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా సహాయం అందించడానికి మైరాడ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్ దాసు, ఫీల్డ్ అసిస్టెంట్లు కరుణాకర్, అంజలి, మౌనిక, ఉపాధ్యాయులు, గీత యాకయ్య, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*నెక్కొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. గురువారం నెక్కొండ మండలం పనిక, గుండ్రపల్లి, మడిపల్లి, వెంకటాపురం, బొల్లికొండ, ముదిగొండ, డీలర్ రేషన్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ తహసీల్దార్ రాజుకుమార్, డిప్యూటి తహసీల్దార్ ఆర్ఐ నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి, నాగేంద్రమ్మ, మాజీ సర్పంచ్ బానోతు వంగాల బాబు, గోమాని మధు, మట్ట బిక్షపతి, శ్రీధర్, చంద్రునాయక్, డప్పు వెంకన్న, అనుముల శ్రీధర్‌రెడ్డి, డీలర్ నందు, నెహ్రూ, వాగ్య, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లీనరి సమావేశాన్ని విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

ఈ నెల 21న రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం క్లీనరి సమావేశానికి తెలంగాణ వాదులు మేదావులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలలో తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడంతో పాటు 250 గజాల స్థలం ఇల్లు నిర్మాణంతో పాటు విద్య వైద్యం ఉపాధి కల్పన మెరుగుగా అందిస్తామని ప్రకటించి తీరా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను విస్మరించడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో డివిజన్ కేంద్రంలో మండల కేంద్రంలో ఉద్యమకారుల విశ్రాంత భవనాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కాక మరిన్ని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించేందుకునేందుకే ఈ ప్లీనరి సమావేశం జరుగుతుందని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముందస్తు అక్రమఅరెస్ట్‌లను ఖండించాలి

*గార్ల, ఏప్రిల్3 ప్రభాతవార్త:*

యూనివర్సిటీ భూములను కాపాడాలని ఐక్యవిద్యార్థి సంఘం ఆద్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా పాల్గొనకుండా అడ్డుకుంటు అర్ధరాత్రి ముందస్తు అక్రమ అరెస్ట్‌లను ఖండించాలని, అక్రమంగా అర్ధరాత్రి అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ తెలిపారు. భారతదేశం గర్వించే విధంగా ఎంతో మంది మేధావులు అందించిన హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అమ్మకానికి వేలం వేయడం యూనివర్సిటీ పతనాన్ని కోరుకున్నట్లేనని ప్రభుత్వంపై మండిపడ్డారు. యూనివర్సిటి భూములను వేయం వేయడాన్ని నిరసిస్తు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను లాఠిచార్జి చేయడం అప్రజాస్వామికచర్యన్నారు. యూనివర్సిటీ భూముల అమ్మకాల వేలంను వెంటనే విరమించుకోవాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడలాపిడిఎస్‌యు ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారిగా ఆందోళనలు, ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక సీజ్

*గార్ల, ఏప్రిల్3 ప్రభాతవార్త:*

మండల పరిధి ముల్కనూరు పంచాయితీ దుబ్బగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన 30ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తహశీల్దార్ కృష్ణవేణి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. మండల గిర్ధావర్ స్వప్న క్షేత్రస్థాయిలో పరిశీలించగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిల్వచేసినట్లు తేలిందని పెర్కొన్నారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 8న స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం గం.11:30లకు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వేలంపాట నిర్వహించబడునని, ఇసుక వేలంపాటను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర గురువారం ప్రారంభమైంది. 3వ వార్డులో ప్రారంభమైన యాత్ర 9వ వార్డు కాంగ్రెస్ నాయకులకు జాతీయ జండాను రాఘవపురం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డీసీసీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మగాంధిని బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగాన్ని అవహేళగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను దేశం నుండి తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్దం కావాలని పిలుపు ఇచ్చారు. స్వతంత్య్ర భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను దేశ



అభివృద్దికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికి మరచిపోరని, పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప ఈ బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల పాత్ర లేదని అన్నారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్న సందర్భంలో దేశ స్వాతంత్య్రంలో ప్రపంచ పటంలో భారతదేశంను అగ్రమంగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేయాల్సి ఉందన్నారు. స్వతంత్య్ర పోరాటం సలహాలు మరోక పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందని ప్రజలు టిఆర్ఎస్, బీజేపి, ఆర్ఎస్ఎస్‌పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం అయిందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కో ఆర్డినేటర్ మెంగాని అశోక్, పీసీసీ మెంబర్ దబ్బెట రమేష్, సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, సజ్జనపు స్వామి, పానుగంటి శ్రీనివాస్‌హారిక, అరుణ్, రమణాచారి, పొనగంటి శ్రీనివాస్, తాటి అశోక్‌గౌడ్, సుభాష్, ఎద్దు పుష్ప, పద్మ, ఇర్ఫాన్, పెరుమాండ్ల తిరుపతి, అశోక్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

ఐఎస్‌టిఎస్ఓ నిర్వహించిన పరీక్షా ఫలితాలు విడుదల కాగా భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 125 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో మొదటి బహుమతి వెన్నంపల్లి వినూత్న, మూడవ బహుమతి ఎస్ నక్షత్ర, నాలుగవ బహుమతి పి సాయి రక్షిత్, ఐదవ బహుమతి ఎం శ్రీ సాత్విక,7వ బహుమతి గాదర్ల ఆదితి, దుబాసి



వెన్నీల, రామంచ సిరిచందన సాధించారు. అదే విధంగా 39 కన్సోలేషన్, 8 స్పెషల్, 59 గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చీరాల అనిల్ మాట్లాడుతూ నేటి పోటీ పరీక్షలను ధీటుగా ఎదుర్కోవడానికి ఇలాంటి జాతీయ స్థాయి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని, విద్యార్థుల యొక్క మేధాసంపత్తిని పెంచడమే శ్రీ చైతన్య లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఛైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కో ఆర్డినేటర్ శివకోటేశ్వర్‌రావు, అకాడమిన్ డీన్ స్వామి, ఐఎస్‌టిఎస్ఓ ఇంచార్జీ వెన్నంపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఓటుజీఎంకు కవీంద్రకు పదోన్నతి

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఏరియాలో ఎస్ఓటుజీఎంగా విధులు నిర్వహిస్తున్న కవీంద్రకు ఏజీఎంగా పదోన్నతి కల్పిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి పరిశ్రమలో అంచెలంచెలుగా ఎదిగిన కవీంద్ర అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించగా గుర్తించిన యాజమాన్యం అడిషినల్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పించింది. కవీంద్రకు ఏజీఎంగా పదోన్నతి రావటం పట్ల భూపాలపల్లి ఏరియాకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులు అరెస్ట్



భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి 400 ఎకరాల భూముల అమ్మకాలను నిరసిస్తూ గురువారం చేపట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాను దృష్టిలో ఉంచుకొని భూపాలపల్లి పోలీసులు ముందస్తు చర్యగా ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తు చర్యగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసఫ్, జడల రాజేశ్వరి, అజయ్, శేఖర్‌లను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగింది.

## ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

ఈ ఆర్థిక సంవత్సరంకు చెందిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమీషనర్ బిర్రు శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సంచాలకులు పురపాలక శాఖ ఆదేశాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను గత నెల 31 లోపు పూర్తిగా చెల్లించారో అట్టి వారికి ఈ ఆర్థిక సంవత్సరంలో ముందస్తు చెల్లింపు చేసే ఎర్లీ బర్డ్ ఇన్సెంటీవ్ స్కీం ప్రకారం 5 శాతం రాయితీ చేసి ఆస్తి పన్ను చెల్లించుటకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈనెల 30వ తారీఖులోపు చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ గడువు 30 వరకు పెంపు

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ 2020 క్రమబద్దీకరణ సమయంను ఈనెల 30 వరకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్ బిర్రు శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన తెలిపారు. ఈ మేరకు తెలంగాణ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నుండి ఆదేశాలు జారీ అయ్యాయని వెల్లడించారు. 25 శాతం రాయితీతో ఈనెల 30 వరకు ఎల్ఆర్ఎస్ చెల్లించుటకు తెలంగాణ ప్రభుత్వం గడువు పెంచినందున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

## సింగరేణి పాఠశాల ప్రవేశ ద్వారం ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారంను గురువారం జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభం అయిన పాఠశాలకు ప్రవేశ ద్వారం లేనందున గుర్తించలేని విధంగా ఉన్నందున ఈ విషయంను సింగరేణి పాఠశాల హెచ్ఎం యూన్సిరాణి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన యాజమాన్యం ప్రవేశ ద్వారంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, వర్క్‌షాపు డివైజీఎం అరుణ్‌కుమార్, సివిల్ డివైజీఎం రవికుమార్, కరస్పాండెంట్ కావూరి మారుతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధన నైపుణ్యంపై శిక్షణ



భూపాలపల్లి, ఏప్రిల్03, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధన నైపుణ్యాలను పెంపొందించుటకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హెచ్ఎం గోనే శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కో ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ మాట్లాడుతూ ఇటీవల పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు 61 మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ 23 మంది ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో సమర్థవంతమైన తరగతి గది బోధన, అభ్యసన ప్రక్రియలు, మూల్యాంకన పద్దతులు, అభ్యాసన అభివృద్ది కార్యక్రమాలు అందుబాటులో గల సాంకేతిక పరికరాల వినియోగం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు మురళి, సురేష్, రాజబాబు, లక్ష్మయ్య, వీణావాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సన్నబియ్యం పంపిణీ



పాలకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. పాలకుర్తి, తొర్రూరు, చెన్నూరు గ్రామాల్లో గురువారం తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు ప్రారంభించారు. తెలంగాణ ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీని అర్హులైన ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. రేషన్ డీలర్ల పరిస్థితి ని గమనించి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.5వేల గౌరవవేతనం, ఇతరత్రా అలవెన్స్‌లతో ఆదుకోవాలని సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కమ్మగాని రమేష్ తదితరులు తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



రఘునాథపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలో పేర్నిరవి ఆధ్వర్యంలో తెలంగాణ సాయిధరైతాంగ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కురుమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి నిజాం నిరంకుశ తూటాలకు బలి అయినటువంటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తలుచుకుంటే మొదటగా గుర్తు వచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్య అని తెలంగాణలో బానిసత్వాన్ని నిర్మూలించాలని, గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచినటువంటి వ్యక్తి దొడ్డి కొమురయ్య కాబట్టి ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు గొరిగె రవి కురుమ, మాల్ల యాకయ్య, పేర్ని వీరస్వామి, మరాటి జంపయ్య, దేవర మహేందర్, పేర్ని వెంకటేష్, పేర్ని అనిల్, దేవర కుమార్, కొలుపుల రాజు, పేర్ని శ్రీశైలం యాదగిరి, నర్సయ్య, పేర్ని వీరయ్య, దేవర సత్తయ్య కురుమ సంఘం పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



పాలకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం బమ్మెరలో బెల్లంకొండ సోమయ్య దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి గ్రామానికి చెందిన పెంతల అశోక్ ఆధ్వర్యంలో యువకులు, సన్నిహితులు విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా సేకరించిన రూ.56వేల నగదు, 1క్వింట 60కేజీల బియ్యాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బత్తిని నరేష్, జంపాల రాజు, బత్తిని సొమ్మల్లు, కళ్లెం నరసింహులు, బత్తిని పరిసరాములు, బత్తిని మదన్, జున్ను సంపత్, దేవసాని నరేష్, బత్తిని కిరణ్, బత్తిని అనిల్, పందిబోయిన సురేష్, జనగాం సంతోష్, నీరటి శ్రీను పాల్గొన్నారు.

# అటుగా ప్రయాణం నరకమే..

### జయా థియేటర్ రోడ్ లో ట్రాఫిక్ రద్ది..

### ఇష్టారాజ్యాంగా ఆటోలు, గూడ్స్ వాహనాలు..

### నిబంధనలు పాటించని వాహనదారులు..

### ట్రాఫిక్ రద్దితో అప్పుడప్పుడు ప్రమాదాలు..

*(పరకాల ప్రభాత వార్త)*

పట్టణ కేంద్రంలో వాహనాల రద్ధి విపరీతంగా పెరిగిపోతుంది. ప్రధానంగా పట్టణంలోని పలు రోడ్లలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ఇరుకు రాహదారులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మఖ్యంగా పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా,జయా థియేటర్ రోడ్ లో రోడ్డుపైనే తోపుడు బండ్లు, వాహనాలపార్కింగ్ తో రాకపోకలతో పాటు నడవడానికి కూడ ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా పాత ఏటీఎం చౌరస్తా నుండి మార్కెట్ కు వేళ్లే రోడ్డు మరి ఇరుకుగా ఉండడంతో పాటు వాహనాలు రోడ్డుపై నిలపడంతో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనాల రద్దికి అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగడం లేదు. రోడ్ల విస్తరణపై అధికారులు దృష్టి సారించడం లేదు. ప్రదానంగా జయా థియేటర్ రోడ్డు లో అటుగా ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా తోపుడు బండ్లు రోడ్డుపై పెట్ట కుండా వారికి ఎక్కడైన స్థలంకేటాయించాలని పలువురు కోరుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల ఆటోలు, గూడ్స్ వాహనాలు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగ నిలుపుతుండడంతో ఆయా గ్రామాల నుండి పరకాలకు వచ్చిన ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంటుంది. జయా థియేటర్ రోడ్ లో ఉదయం నుండి రాత్రి వరకు కూడ ఇదే పరిస్థితి ఉంటుంది. హుజూరాబాద్ రోడ్డులో బట్టల దుకాణాలు, కిరాణ దుకాణాలు, లేడిస్ కార్నర్స్, రెడిమెడ్ దుకాణాలు, మెడికల్, ఇలా అన్ని దుకాణాలు ఇక్కడే ఉండడంతో షాపింగ్ కు వచ్చే వారి వాహనాలతో పాటు భూపాలపల్లి నుంచి వచ్చే వాహనాలు ఇక్కడి నుండే వెళ్ళనుండడంతో విపరీతంగా ట్రాఫిక్ జామ్ తో గంటల తరబడి రోడ్డుపై నిలబడవలసి వస్తుందని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. ట్రాఫిక్ రద్దితో అప్పుడప్పుడు ప్రమాదాలు కూడ జరుగుతున్నాయని పలువురు పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై తోపుడు బండ్ల వారికి ఎక్కడైన స్థలం కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది..



# వైన్ షాపుల నిబంధనలు బేఖాతర్

### బెల్టు షాపుల్లో జాతర

### ఆదాయంపై వైన్ షాపుల దృష్టి

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలోని వైన్ షాపుల యజమానులు ఎక్సైజ్ నిబంధనలు పాటించడం లేదని మద్యపాన క్రియలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం షాపులు ఉదయం 10 గంటలకు తెరవాలని, అలాగే రాత్రి 10 గంటల వరకు మూసివేయాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ ప్రాంతంలో ఒక్క మద్యం షాపు మాత్రమే ఉంది. మిగతా వైన్ షాపులు పట్టణ శివారు ప్రాంతాల్లో వెలిసాయి. వాటి చెంతకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి. శివారు ప్రాంతంలోని కొన్ని వైన్ షాపులు ఉదయం 9 10 గంటల దాకా తెరుచుకోవు. ఎందుకంటే ఆ వైన్ షాప్ చింతనే బెల్ట్ షాపులు ఉంటాయి. సిండికేట్ నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయబడుతుంది. ఆ బెల్ట్ షాపుల్లో 90 ఎం.ఎల్ మద్యం వివిధ బ్రాండ్లకు చెందిన వాటిపై అదనంగా రూ. 20లు తీసుకొని మద్యం విక్రయిస్తుంటారు. అలా అదనపు లాభాన్ని పొందడానికి ఆలస్యంగా తెరవడం, రాత్రి 8:30 గంటలకే మూసి వేయడం జరుగుతుందని మద్యపాన ప్రియలు చెబుతున్నారు. వైన్ షాపుల నిర్వాకం వల్ల మద్యపాన ప్రియుల జేబులు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం మద్యం షాపు తెరిచే వరకు రాత్రి మూసివేసిన అనంతరం బెల్టు షాపుల్లో జాతర కొనసాగుతుంటుంది. వైన్ షాపుల తీరుపట్ల బాధ్యత ఉన్న ఎక్సైజ్ అధికారులు గానీ, ఇటు శాంతి భద్రతలను పర్యవేక్షి ంచాల్సిన పోలీసులు గానీ పట్టించుకోకపోవడం గమనార్హం. ఎందుకంటే ప్రభుత్వానికి రెండవ స్థాయిలో ఆదాయం అందించేది ఎక్సైజ్ శాఖ అని మిన్నకుండి పోతున్నారని మద్యపాన ప్రియులు ఆరోపిస్తున్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ప్రారంభమైన రెండు రోజుల శిక్ష

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 3 :*

ఈ విద్యా సంవత్సరంలో పదోన్నతి పొందిన వివిధ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ శిబిరాలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి సందేశం ఇచ్చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండ నందు జరుగుతున్నటువంటి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తెలుగు ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ . విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ముఖ్యంగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని) సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంచాలని ఆమె తెలిపారు. పిల్లలను పాఠశాల వైపు ఆకర్షించేలా ఉపాధ్యాయుల కృషి ఉండాలని, తల్లిదండ్రులతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా మరియు విద్యార్థుల యొక్క ప్రతిభను చాటడం ద్వారా పాఠశాలల నమోదు పెంచాలని ఆమె సూచించారు. ప్రభుత్వము విద్యార్థుల యొక్క శ్రేయస్సును ఉద్దేశించి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను కూడా బోధనలో మిళితం చేస్తోందని, ఉపాధ్యాయులు ఐ. సి. టి. స్కిల్స్ పెంచుకోవాలని ఆమె తెలిపారు. భాష పై పట్టు సాధించేలా, విద్యార్థులను చదవడంలో, రాయడంలో వినూత్నంగా ఆలోచింప చేయాలని ఆమె తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు ఉండాలని ఏ విద్యార్థి అయినా చిన్న సమస్య ఎదురైనా ఉపాధ్యాయులను ఆశ్రయించే విధంగా, ఉపాధ్యాయులు నమ్మకం కలిగించాలని , ఆ వైపుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండ ప్రధానోపాధ్యాయులు కుర్ర రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రామకృష్ణ, రిసోర్స్ ఉపాధ్యాయులు మల్లారెడ్డి, మనోహర్ నాయక్, తాడూరి శ్రీనివాస్, సంపత్ కుమార్, రవి కుమార్ , వాసుదేవరావు, బాలమురళీకృష్ణ, గ్రేసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధం పనులు సక్రమంగా చేపట్టాలి.

### డిపిఓ ఎల్.లక్ష్మిరమాకాంత్.

*శాయంపేట,ఏప్రిల్ 3,(ప్రభాతవార్త)*

పారిశుద్ధం పనులు సక్రమంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఎల్. లక్షి మ్రరమాకాంత్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆనుకుని ఉన్న వీధులు, మేయిన్ బజార్,డంపింగ్ యార్డ్, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ మండలంలోని పారిశుద్ధం పనులపై ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం మండల కేంద్రంలో పారిశుధ్యం, పరిశుభ్రత పనులు బాగున్నాయని వెల్లడించారు.రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ కు సూచించారు.గ్రామాలో కార్యదర్శులు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు పారిశుద్ధం,త్రాగునీరు, వీధి దీపాల సమస్యలపై,అధికారుల పనితీరు పై తన దృష్టికి రావాలని కోరారు.ఈ తనిఖీలో డిపిఓ తో ఒక్క పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ హాజరై మిగతా మండల అధికారులు లేకపోవడం గమనార్థం.



# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడగింపు

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజులు 20 !!శాతం రాయితీతో చెల్లించేందుకు ఇచ్చిన గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ గడువు ఏప్రిల్ 20వ తేదీ వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది ముందుగా ప్రకటించినట్లు మార్చి 31వ తేదీ చివరి రోజు అనుకున్న వారికి కొంత ఉపశమనం కలిగినట్లయితే

# హైదరాబాద్ సెక్రటేరియట్లో అక్రమ అరెస్టులు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలి

### పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్

*ఏప్రిల్ 3, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఈరోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి చేసిన విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు సిగ్గుచేటు అని.పిడిఎస్యు జాతీయ నాయకులు పి మహేష్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వి శ్రీకాంత్, పోడపంగి నాగరాజ్ లతోపాటు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ముందస్తుగా అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జులు, అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులు మోపడం ప్రజా పాలనకు విరుద్ధంగా కొనసాగుతుందని అన్నారు. హెచ్ సి యు 400 ఎకరాల భూములను వేలం వెయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఈ వేలం వేసే ఆలోచనని తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ విరమించు కోవాలని, విద్యార్థులపై లాఠీచార్జులు యూనివర్సిటీల భూముల అక్రమాలకు విరుద్ధంగా నిరసన తెలపడానికి వామపక్ష సంఘాలు సెక్రెటరీ ముట్టడికి పిలుపునిచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన విధానాన్ని మార్చుకోకపోతే ఉద్యమం ఉధృతత పెంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాల ఐక్యతతో ధర్నాలు, నిరసనలు, ప్రభుత్వ కార్యాలయ ముట్టడులు కొనసాగుతాయని హెచ్చరించారు.



# ఐ ఎన్ టిఎస్ఓ.( ।విగిశీవీ ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ ) పరీక్ష ఫలితాలు వెల్లడి.

*ప్రభాతవార్త సుబేదారి:*

ఐ.ఎన్. టి. ఎస్. ఓ. పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ. హనుమకొండలోని నక్కల గుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల 4 బ్రాంచి విద్యార్థులు ఐ. ఎన్. టి. ఎస్. ఓ. పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ఐ. ఎన్. టి. ఎస్. ఓ. పరీక్ష కు 175 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 130 మంది విద్యార్థులు ఎంపిక అయినట్టు ప్రిన్సిపల్ నలిని శ్రీ , స్కూలు ఇన్చార్జి డి.నాగేశ్వరరావు తెలిపారు. వీరిలో 40 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, 65 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, 25 మంది విద్యార్థులకు కన్సోలేషన్, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ. ఎం రాజేశ్వర్ రెడ్డి , కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ.... ఒకే బ్రాంచ్ నుండి ఇంతమంది ఎంపిక కావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటడంలో కృత కృత్యులయ్యారని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, ఏ.జీ.ఎం రాజేశ్వర్ రెడ్డి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, స్కూలు ప్రిన్సిపల్ నళిని శ్రీ, స్కూల్ ఇన్చార్జి నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## మై కెరీర్ మై ఫ్యూచర్ అనే కార్యక్రమం ద్వారా ప్రసారితం జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 3 :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పాఠశాల విద్యాశాఖ మరియు ఎస్. సి. ఈ. ఆర్. టి. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల అందరికీ రేపు అనగా 442025 తేదీన ఉదయము 10:00 నుండి మధ్యాహ్నము 12 .10 నిమిషముల వరకు మై కెరియర్మై ఫ్యూచర్ అనే కార్యక్రమాన్ని టి సాట్ (గిళీతిగి) ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయుచున్నది. కావున సంబంధిత ప్రభుత్వ !! ప్రైవేటు, గురుకుల, మోడల్ స్కూల్ల, వివిధ సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, , ప్రిన్సిపాల్ లు, ప్రత్యేక అధికారులు,ఉపాధ్యాయులు అందరూ కూడా తమ తమ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల అందరిని రేపు పాఠశాలకు వచ్చి ఆ కార్యక్రమాన్ని వీక్షి ంచవలసిందిగా నిర్దేశించగలరు. ఇందుకుగాను తమ పాఠశాలలో ఉన్నటువంటి ప్రొజెక్టర్లు గానీ, ఐఎఫ్పిస్(।నీశ్బి) గాని, టీవీలు గానీ సిద్ధం చేసి ఉంచుకోగలరు. ఈ కార్యక్రమము అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో జరుగునట్లుగా ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి, హనుమకొండ శ్రీమతి డి వాసంతి ఆదేశించారు.

## స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించడం మన కర్తవ్యం గా ఉండాలి.

### పురుషోత్తం విశ్రాంత అటవీ అధికారి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యావిభాగం ఏప్రిల్ 3 :*

ప్రభుత్వ విద్యాశాఖ, రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో మ్యాథమెటిక్స్, సైన్స్ క్విజ్ రాత పరీక్షలు నవీన్ కుమార్ సమన్వయకర్తగా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.



ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామ్ ధన్ ధర్మసాగర్ మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పాఠశాల దశలోనేశాస్త్రీయ వైఖరులు పెంపందుతాయని అన్నారు. ధర్మసాగర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలల నుండి 46 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ క్విజ్ పోటీలలో సీనియర్ విభాగంలో రామ్ చరణ్ (దేవనూర్), గీతిక శ్రీ (తాటికాయల) , జూనియర్ విభాగంలో రామ్ చరణ్ (తాటికాయల) ,కే నవ్య (ధర్మసాగర్) ఉత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తద నంతరం హనుమకొండ జన విజ్ఞాన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థలు" అనే విషయాలపై ఆ వేదిక అధ్యక్షులు విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం కీలక ఉపన్యాసం చేస్తూ స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థ అనేది ఒక సమగ్రమైన విధానం. దీనివల్ల నీటి వనరుల సమగ్ర ఉపయోగం పునర్వినియోగం పరిరక్షణ సాధ్యమవుతుంది అని తెలియజేస్తూ, స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులు అమలు చేయడం మన తక్షణ కర్తవ్యం కావాలని చెప్పి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .మరో వక్త వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, ఋజువులతో కూడిన అంశాలనే నమ్మేలా తమ రోజువారి జీవన సమస్యలకు పాఠశాల పరిష్కారం చూసుకునేలా తర్ఫీదు నివ్వాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గైడ్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లాసీ కట్స్ సెలూన్ ను ప్రారంభించిన దాస్యం వినయ్ భాస్కర్

*ప్రభాత వార్తా సుబేదారి:*

హనుమకొండ జిల్లా హంటర్ రోడ్ లోని న్యూ శాయంపేట వద్ద జంపాల శ్రీనివాస్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన క్లాసీ కట్స్ సెలూన్ ను ప్రారంభించిన దాస్యం వినయ్ భాస్కర్ గారు గురువారం రోజున ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలందించి మన్నలు పొందాలని, వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

### మాజీ చైర్మన్లు సుధీర బాబు, మర్రి యాదవ రెడ్డి

*ఏప్రిల్ 3, ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన గురువారం రోజున జరిగింది. ఈ



సందర్భంగా మాజీ చైర్మన్లు సుధీర్ బాబు, మర్రి యాదవరెడ్డి లు మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్ల మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన వీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారు. కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసింది.తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి, వారి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహి ంచిన ఘనత కేసీఆర్ గారిది, బీఆర్ఎస్ పార్టీది అని అన్నారు. కార్యక్ర మంలో నాయకులు ఎండీ నయీమొద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, తుమ్మ ఆనంద్, మూడిక రాజు యాదవ్(పెద్ది రాజు), కోటేశ్వర్ రావు, పైండ్ల రాజ్ కుమార్, దేవమ్మ, రఘు, ఖలీల్, కంది యాదగిరి, పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తుంది..

### అశ్విని రాథోడ్, కార్తీక్ సింగ్

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు వరంగల్ పశ్చిమ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాకూర్ కార్తిక్ సింగ్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ అశ్విని రాథోడ్ మరియు జిల్లా అధ్యక్షులు దిలీప్ రాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అశ్విన్ రాథోడ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్యవారధిగా పనిచేయాలని మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద అర్హులైన నిరుద్యోగులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారుజిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజు గారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంపై బీదిగీ యూనివర్సిటీ నందు ఉన్న ప్రభుత్వ భూముల పైన అసత్య ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ మరియు బిజెపి వారికి కౌంటర్ చేస్తూ ప్రతి ఒక్కరూ వీడియో చేసి తమ సోషల్ మీడియా మాధ్యమాలలో పోస్ట్ చేయగలరని తెలియజేశారుఅసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మరియు ప్రతిపక్షాల అర్థరహిత ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఉంది అని తెలియజేశార



నాయకులు జానకీరాములు, వేణుగోపాల్, సృజన్, అఖిల్, రవి



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ సాయుధ పోరాటం తొలి పోరాటయోధుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకుని జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, ముక్తి కోసం విముక్తి ఉద్యమంగా కడవండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి హాజరు కావడం



గర్వకారణమని అన్నారు. అప్పట్లో నిజాం పాలనలో జాగిదారులు, దేశ్మకులు, భూస్వాములు, పాండేలు, మొద్కలెన దొరల ఆగడాలకు విసిగి వేసారిన ప్రజలను కచేతన్యపరిచి జనగామ తాలూకా విసునూరు దేశ్ ముక్ రామచంద్రారెడ్డి ఆధీనంలో నున్న 60 గ్రామాలలో ఒక్కటెన కడవెండి రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మకు వ్యతిరేకంగా అనేకమార్లు గొడవలు జరగడం తొలిసారిగా పన్నులు చెల్లింపు కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది కొమురయ్యను హతమార్చాలని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ఆత్మరక్షణ కోసం 60 మంది వాలంటరీ దళాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇంతటి ఉద్యమ స్ఫూర్తి స్మరించుకోవడం ఎంతైనా ఉందని ఆయన అన్నారు సుమారు 200 మంది ప్రజలు పైగా దొరలకు వ్యతిరేకంగా నినాదాలతో ఆ ప్రదేశాలంతా ఊరిస్తూ ర్యాలీగా బయలుదేరిన సమయంలో గడికి ఎదురుగా ఉన్న ప్రైవేటు రక్షణ దళం ర్యాలీగా వస్తున్న ప్రజలను చూసి దిగ్భ్రాంత్కులె మిష్కల్ అలీ నాయకత్వంలోని దొరల రక్షణ బృందం కాల్పులు జరపడం జరిగింది ఆ క్రమంలో దొడ్డి కొమరయ్య మరణించడం జరిగింది శాంతియుతంగా జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి దొడ్డి కొమురయ్య మరణం స్ఫూర్తిదాయకమై చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సైతం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది, అని దొరల ఆధీనంలో ఉన్న భూములను పంచడం జరిగిందని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి గణేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజంఅధికారి. శివాజీ, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి ఆసనాల శ్రీనివాస్ గౌడ సంఘం అధ్యక్షులు రామస్వామి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్, ఎన్జీవో నాయకులు మండల పరశురాములు మరియు వివిధ కుల సంఘ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## హెచ్‌సీయూ భూముల విక్రయం ఆపే వరకు పోరాటం

### సచివాలయం ముట్టడికి వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

*పరకాల ఏప్రిల్ 3( ప్రభాత వార్త)*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆపేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రాష్ట్ర సచివాలయ ముట్టడికి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యుడు కోగిల సాయి తేజలను ముందస్తు అరెస్టు చేశారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ఘనంగా నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి**

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3*

పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య గారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. అన్యాయానికి వ్యతిరేకంగా, రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు. ఆయన చూపిన మార్గంలో నడిచి, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోంది. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు రైతుల భద్రతకు కల్పించిన అద్భుత సంక్షేమ కార్యక్రమాలు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారి జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అని పేర్కొన్నారు.. అదనంగా, రైతులు అన్నదాతలు. వారికి గౌరవం కల్పించడం మన బాధ్యత. దొడ్డి కొమురయ్య వంటి పోరాట యోధుల త్యాగాల వల్లే ఈ రోజు రైతులు హక్కులు పొందగలుగుతున్నారు. ఈ త్యాగాలను గుర్తుంచుకుని, ప్రతి రైతు సంక్షేమానికి పాటుపడాలి అని ఎమ్మెల్యే గారు అన్నారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రాంతీయ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు. దొడ్డి కొమురయ్య గారి ఆశయాలను కొనసాగిస్తూ, రైతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



## రాయపర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఉచిత రేషన్ సన్నబియ్యాన్ని పంపిణీ

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ రోజు రాయపర్తి మండలంలోని రాయపర్తి పట్టణం, తిరుమయపల్లి, గన్నరం, కొండూరు, కేశవపురం, కొలన్ పల్లి గ్రామలలో.. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని అధికారులతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన రాయపర్తి మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హామ్యనాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, డీఎఫ్ఓ నాగమణి, ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, డి టి ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ చంద్రమోహన్, ఎం పి ఓ ప్రకాష్, రాయపర్తి పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గీరగాని రాజు, కేశవపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ సుధాకర్, తిరుమల పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, గన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టె ఎల్లేష్ నయీమ్, గారే భిక్షపతి, ఎండీ కాజామియా, ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, వెంకన్న, రఫిక్, పోగులకొండ వేణు, యాకుబ్, గిరిగాని వేణు, ప్రవీణ్, ఫెరోజ్, పట్నం సురేష్, రాజశేఖర్, నరేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

*వర్ధన్నపేట, ఏప్రిల్ 03, ప్రభాత వార్త:*

వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చరిత్రాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రం చేయని ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని పేదల కొరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేదలు మూడు పూటలా తినే పట్టెడన్నం రేషన్ షాప్ ద్వారా అందివ్వాలనే సాధుద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం కృషి చేసేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్నిరంగాల్లో దుసుకెళ్తోందన్నారు. పేద ప్రజల ఆత్మగౌరవం కొరకు ఏ కార్యక్రమమైన చేయడం కొరకు ప్రభుత్వం ఏ విషయంలోనూ వెనుకడబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటి సభ్యులు, మాజీ సర్పంచ్ బర్ల బాబు, పెండ్యాల భిక్షపతి, జనగాం చిన్న మల్లయ్య, మండ నిలమ్మ, ఉడుతల మమత, వర్ధన్నపేట మండలం యూత్ మాజీ అధ్యక్షులు బర్ల సతీష్, చెన్నారం గ్రామ పార్టీ సీనియర్ నాయకులు అమరాజు స్వామి, బర్ల కుమారస్వామి, అడ్డూరి స్వామి, పెండ్యాల ఓదెలు, బర్ల కొమ్మలు, జన్ను రాజాలు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ డిజూవీ రాజమణి, గ్రామ పంచాయతీ అధికారి మురళీ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## వేలేరు మండల స్థాయి క్విజ్ పోటీలు

*వేలేరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త.*

మండల స్థాయి క్విజ్ పోటీలలో ప్రతిభ చాటిన సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు వేలేరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో విద్యాశాఖ ఉన్నత అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి అధ్యక్షతన రాష్ట్రీయ ఆవిష్కరణ అభియాన్ మండల స్థాయి క్విజ్ పోటీలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు ఈ పోటీలలో మండల స్థాయిలోని 8 ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు పాఠశాల స్థాయిలో గెలుపొందిన సీనియర్స్ నుండి ఇద్దరు జూనియర్స్ నుండి ఇద్దరు పాల్గొనడం ఈ పోటీలలో సీనియర్ విభాగం నుంచి మొదటి ద్వితీయ స్థానాలలో టీజీఎస్ విద్యార్థులు డి అక్షయ్ 9వ తరగతి ఎనిమిదవ తరగతి విద్యార్థులు నిలిచినారు జూనియర్ విభాగంలో సెయింట్ ఫ్రాన్సిస్ వేలేరు ఏడవ తరగతి విద్యార్థిని బేల కావ్య శ్రీ మొదటి స్థానంలో నిలువగా రెండో స్థానంలో టీజీఎస్ వేలేరు ఏడవ తరగతి విద్యార్థి కె శ్రీకర్ ఆదిత్య ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి జడ్.పి.హెచ్.ఎస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర్ పోటీలో వేలేరు మండలం ఇంచార్జ్ ఫీచర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు దయాకర్ గణిత శాస్త్ర




## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య

*కమలాపూర్, ప్రభాత వార్త:*

హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న వంగపల్లి, మర్రిపల్లిగూడెం ఉప కేంద్రాలను సందర్శించారు. బాలింత సేవలు, వయోవృద్ధుల సేవలు, ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అతని సందర్శనలో నవజాత శిశువులు, వారి తల్లుల ఆరోగ్య స్థితి గురించి అప్పయ్య విచారించారు. డెలివరీ తర్వాత ఒక సంవత్సరం వరకు తల్లులకు తదుపరి సేవలను అందించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ వంగపల్లి వద్ద కొత్తగా నిర్మించిన ఉపకేంద్రం భవనాన్ని కూడా పరిశీలించారు. సబ్ సెంటర్లలో అందించిన సేవలను సమీక్షించి పిల్లల కోసం టీకా కార్యక్రమాలు, వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం ఉప్పల్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, అలాగే పిల్లలకు టీకా కార్యక్రమాలతో సహా అందించిన సేవలను ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వెంట డాక్టర్ ఎస్. నాగరాజు, మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్లు వెంకట రమణారెడ్డి, థామస్, అమృత హెల్త్ అసిస్టెంట్లు రాము, బాబు, సిస్టర్లు సరోజ, ప్రేమలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలికి.. చిలికి.. గాలివానగా మారిన.. చిలకవాగు భూ ఆక్రమణలు..

### రంగంలోకి దిగిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం..

### నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజల డిమాండ్..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

నిలువ నీడలేని అభాగ్యులు, పేదరికంలో అదోలోకంలో ఉన్న వారు ఎక్కడైన సర్కారు భూమిలో గుడిసె వేసుకుంటేనే.. పీకి పడేసే ప్రభుత్వ యంత్రాంగం హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సర్కారు భూమి కనిపిస్తే.. అక్కడ ఆర్టీసీ బస్‌లో ఖర్చీఫ్ వేసిన మాదిరిగా ఆక్రమించుకుంటూ, అడ్డదారిలో నిర్మాణాలు చేపట్టి, సంవత్సరం నిండకుండానే లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు గడిస్తున్న భూ అక్రమణలదారులపై హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ రహదారిని ఆనుకుని ఉన్న చిలక వాగు పరిసర భూములను కొందరు భూ అక్రమణదారులు రాజకీయ నేతల సహకారంతో అధికారుల అక్రమ అడ్డదారులలో నిర్మాణాలు జరుగుతున్న పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో, పటిష్టమైన ఇండ్ల నిర్మాణమే జరిగిపోయింది. ఈ నిర్మాణాలపై వాగు పెద్దమోరి ఇరువైపుల భూమిని సర్వే చేయాలని ఆక్రమించుకున్న భూములను సర్కారు స్వాధీనం చేసుకోవాలని ముదిరాజ్ మహాసభ కొద్ది రోజుల క్రితం జిల్లా అధికార యంత్రాగానికి విజ్ఞప్తి చేసింది. ఈ సంఘటనలు పత్రికలలో, టీవీలలో, సామాజిక మాధ్యమాలలో బహిర్గతం కావడంతో స్పందించిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం చిలకవాగు భూ అక్రమణలపై గురువారం ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, జిల్లా సర్వే అధికారులు డిఐ ఎండి ఫయాక్ అలీ, మండల సర్వేయర్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేఖర్, కార్యదర్శి రామ్‌కీ, ఇరిగేషన్ అధికారులు సాయికిరణ్ పలువురు పట్టణ వాసులు అక్రమ నిర్మాణాలను అధికారులకు చూపించి, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కబ్జాకు గురైన ప్రాంతాలను సర్వే చేయించడంతో చిలక వాగు కథ పట్టణంలో చిలికి చిలికి గాలివానగా మారింది. భూ కబ్జాదారులు వాగుకు ఇరువైపుల స్థలాలను అక్రమించి, మరికొన్ని చోట్ల మట్టితో పూడ్చి పర్మినెంట్ కట్టడాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చిలక వాగు ప్రభుత్వ భూ అక్రమణ గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పట్టణంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు ఉన్న వారు కన్నెత్తైన చూడకపోవడంతో, మున్సిపాలిటీ, రెవెన్యూ యంత్రాంగం పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు చోట్ల అక్రమించుకుని కట్టుకున్న నిర్మాణాలకు వక్రమార్గంలో ఇంటి నెంబర్‌లు పొంది, కరెంట్ కనెక్షన్‌లు పొంది, అమ్ముకున్నారన్న ఆరోపణలు పట్టణంలో దుమారమే రేపుతుంది. హుజురాబాద్ పట్టణంలో పలు సామాజిక వర్గాల ప్రజలు నిలువ నీడలేక ఇప్పటికి చెట్ల నీడన, పుట్టల నీడన, సర్కారు కూలిపోయిన భవనాల నీడన, రేకుల షెడ్లలో, పూరిగుడిసెల్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. అలాంటి వారికి అందకుండా భూ కబ్జా మాఫియాలు హుజురాబాద్ పట్టణంలో రాజ్యమేలుతున్నాయని, ముదిరాజ్ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమించుకున్న కోట్ల రూపాయల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కాపాడాలని, అక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొలిపాక సమ్మయ్య జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు.

## విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు అప్రజస్వామికం.. !!

**HCU భూముల వేలం ఆపాలి...**

**కొండా సురేఖ ఇంటిని ముట్టడి చేసి అరెస్ట్ అయిన విద్యార్థి సంఘాలను నాయకులను పరామర్శించిన వివిధ పార్టీల నాయకులు**

*ఏప్రిల్ 3, ప్రభాతవార్త బాలసముద్రం :*

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠి చార్జినీ నిరసిస్తూ, 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వెయ్యొద్దంటూ డిమాండ్ చేస్తూ, మంత్రి కొండ సురేఖ స్పందించాలనీ బుధవారం మంత్రి ఇంటిని శాంతియుతంగా ముట్టడించి నిరసన తెలియజేస్తున్న విద్యార్థి నాయకులను హడావిడిగా అరెస్టు చేసి నిన్నటి నుంచి ఈరోజు వరకు నిర్బంధించడం అప్రజాస్వామీకం అని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.... అరెస్టు అయిన విద్యార్థి నాయకులను వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు శిరబోయిన కరుణాకర్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ లు సుబేదారి పోలీస్ స్టేషన్ లో విద్యార్థి సంఘం నాయకులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడో హామీగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉంటుందని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం రేవంత్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని అన్నారు., ప్రభుత్వ భూములతో పాటు పర్యావరణాన్ని , ప్రకృతిని ముందు తరాలకు అందించాల్సిన ప్రభుత్వం ఈరోజు తన కొమ్మను తానే నరుక్కున్న విధంగా హెచ్.సి.యు. 400 ఎకరాల భూములను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేయడం దుర్మార్గమైన చర్యలన్నారు. వెంటనే భూముల వేలాన్ని ఆపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్.సీ.యు. విద్యార్థులతోపాటు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సుబేదారి, కేయూ, హనుమకొండ పోలీస్ స్టేషన్లలో అరెస్టు అయిన కె.యు. విద్యార్థి సంఘాల నాయకులుమొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి. నరసింహారావు (పి.డి.ఎస్.యు), బైరపాక ప్రశాంత్, జట్టి రాజేందర్, ఆరూరి రంజిత్, సురేష్, అనిల్ (బి.ఆర్.ఎస్.వి)హకీం నవీద్ (ఏ.ఐ.ఎస్.బి)కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ) మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ)మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఫ్) మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు) ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్. యు) కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ (బిఎస్ఎఫ్), మిస్రీనా సుల్తాన్, రాచకొండ రంజిత్, వంశీ, ముషరాఫ్ (పి.డి.ఎస్.యు), గణేష్ (డిఎస్ఏ)వినయ్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) తదితరులు ఉన్నారు.



## రాయపర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఉచిత రేషన్

**సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి**

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 3*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శ్రీమతి యశస్విని ఝాన్సీ రేడ్డి గారి ఆదేశాల మేరకుఈ రోజు రాయపర్తి మండలంలోని రాయపర్తి పట్టణం, తిరుమయపల్లి, గన్నరం, కోన్డూరు, కేశవపురం, కోలన్ పల్లి గ్రామలలో..తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని అధికారులతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన రాయపర్తి మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, ఆకుల సురేందర్రావు, కుంట రమేష్, డీఎఫ్ఓ నాగమణి, ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, డి టీ ఓ శ్రీనివాస్ రేడ్డి, ఆర్ఐ చంద్రమోహన్, ఎం పి ఓ ప్రకాష్, రాయపర్తి పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గీరగాని రాజు, కేశవపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ సుధాకర్, తిరుమల పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, గన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టె ఎల్లేష్ నయీమ్, గారే బిక్షపతి, ఎండీ కాజామియా, ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, వెంకన్నబ్బై రఫిక్, పోగులకొండ వేణు, యాకుబ్, గిరిగాని వేణు, ప్రవీణ్, ఫెరోజ్, పట్నం సురేష్, రాజశేఖర్, నరేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.

*శాయంపేట, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం గంగిరేణీగూడెం గ్రామానికి చెందిన చెంగలి



రాజమోళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 24 వేలు అందజేశారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతు సునీల్, చప్పిడి నాగరాజు, మామిడి రాజు, నిజముద్దీన్ రఫీ వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

**తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి**

**తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి**

*ఏప్రిల్ 3, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా, ఉద్యమ వార్తలను ప్రచురించి రాష్ట్ర సాధనలో ముందున్న తెలంగాణ జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ జర్నలిస్టులుగా గుర్తించి అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి విజ్ఞప్తి చేశారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపెల్లి ముత్తేష్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13 హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడపత్రికల ఆవిష్కరణలో పాల్గొని ఆయన మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న పెను మార్పులతో వేల సంఖ్యలో జర్నలజంలోకి వస్తున్న ప్రింటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రాజేంద్రప్రసాద్, ఎల్ రాజు, బొడ్డు అశోక్, చార్వక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు వేముల యాదగిరి, బాబన్న లు మాట్లాడుతూ ప్రతి ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ ఎన్నో త్యాగాలు చేస్తున్న పాత్రికేయులకు నేడు ఆదరణ కరువైందని, బతుకలేక బలిదానాలు చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ జర్నలిస్టులు తెలంగాణ కోసం అనే నినాదంతో వీరోచితంగా పోరాడిన జర్నలిస్టులకు గత పాలనలో 10 ఏండ్ల పాటు తీరని అన్యాయం జరిగిందని, ప్రస్తుతం అధికారంలోనున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కాలంలోని జర్నలిస్టులను ఉద్యమకారులుగా గురుంచి అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు యార సాంబయ్య, గంగారపు విజయ్, రాంరెడ్డి, కొనగంటి కృష్ణ, ప్రకాష్, సుమన్, వినోద్, పోతరాజు లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కొండాపురం గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి సన్న బియ్యం పంపిణీ

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 4*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రేడ్డి గారి ఆదేశాల మేరకుఈ రోజు రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామం లో..తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని, టెంకాయలు కొట్టి, ప్రారంభించిన వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డివ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామంలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి గారి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తునట్లు తెలిపారు, ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబలకు పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు.



## ఆర్టీసీ వరంగల్ రీజినల్ కార్యాలయం నాన్ ఆపరేషన్ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా శ్రీ తౌటం జయప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక

*తఏప్రిల్ 3, ప్రభాతవార్త బాలసముద్ర :*

గురువారం హనుమకొండ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు హాజరయ్యారు. సమావేశ సందర్భంగా వరంగల్ రీజినల్ కార్యాలయం నాన్ ఆపరేషన్ అధ్యక్షుడిగా తౌటమ్ జయప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రీజినల్ మేనేజర్ కార్యాలయంలోని పీవో సెక్షన్ లో డిప్యూటీ సూపరింటెండెంట్ (పి)గా పని చేస్తున్న శ్రీ తౌటం జయప్రకాష్ ని ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం ఆఫీస్ నాన్ ఆపరేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య, నాన్ ఆపరేషన్ కార్యదర్శి శ్రీమతి ఏరుకొండ ప్రవళిక తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ తౌటం జయప్రకాష్ మాట్లాడుతూ... ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడటమే కాకుండా ఆర్ఎం ఆఫీస్ లోని బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ డిపోల నుంచి వచ్చిన రీజినల్ కమిటీ బిసి సంఘం నాయకులు , ఆర్ఎం ఆఫీస్ నాన్ ఆపరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.



